# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి

సంపుటి: 2 సంచిక: 227

శనివారం,

జూన్ 15, 2024

పేజీలు: 8

వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## ఈ నెల 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక..?

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఎవరు..? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఎన్డీయే కూటమి నుంచి ఇప్పటి వరకు ఎవరి పేరూ తెర పైకి రాలేదు. ఈ సస్పెన్స్ కొనసాగుతుండగానే లోక్‌సభ స్పీకర్ ఎన్నిక తేదీ ఖరారైంది..పార్లమెంట్ తొలి సెషన్ ప్రారంభమైన రెండు రోజుల తర్వాత.. అంటే జూన్ 26న స్పీకర్ ఎన్నిక జరగనున్నట్టు లోక్‌సభ సెక్రటేరియెట్ గురువారం ప్రకటించింది. ఎన్నిక జరగనున్న ముందు రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు తాము మద్దతు ఇచ్చే ఇతర సభ్యుడి పేరుని సెక్రటరీ జనరల్‌కు రాత పూర్వకంగా తెలియజేయ వచ్చునని స్పష్టం చేసింది. కాగా, లోక్‌సభ సమావేశాల్లో మొదటి రెండు రోజులను కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారానికి కేటాయించ నున్నారు.

ఇక జూన్ 24 నుంచి జూలై 3 వరకు పార్లమెంట్ సమావేశాలు జరగ నున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల నూతన మంత్రి కిరెన్ రిజిజు వెల్లడించారు. మొదటి రెండు రోజుల పాటు కొత్త ఎన్నికైన ఎంపీల ప్రమాణ స్వీకారం లేదా లోక్‌సభలో వారి సభ్యత్వాన్ని ధృవీకరించే ప్రక్రియ కొనసాగుతుందని, అనంతరం సభ స్పీకర్‌ను ఎన్నుకుంటారని వివరించారు. జూన్ 27న రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ తన మంత్రి మండలిని పార్లమెంటుకు పరిచయం చేస్తారని తెలుస్తోంది. పార్లమెంట్ ఉభయ సభల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో ప్రధాని మాట్లాడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి..

# తెలంగాణలో పర్యాటక, ఆతిధ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

- ♦తెలంగాణలో పర్యాటక ప్రాంతాలకు లోటు లేదు
- ♦వెడ్డింగ్ డెస్టినేషన్ కు అనువైన వనరులు ఎన్నో ఉన్నాయి
- ♦ప్రకృతి పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా వినియోగించుకోండి
- ♦రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్నిరంగాల్లో సమ్మిళిత అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం
- ♦జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్

తెలంగాణలో వినోదం, విజ్ఞానం, ఆధ్యాత్మిక అనుభూతిని పంచే పర్యాటక ప్రాంతాలకు లోటులేదని, తెలంగాణలో చూసి తీరాల్సిన చారిత్రక, వారసత్వ కట్టడాలు, పురాతన సంస్కృతికి ప్రతీకగా నిలిచే కళారూపాలు, ప్రకృతి ఒడిలో సెద తీరే ప్రాంతాలు, ఆహ్లాదానికి సాహసకృత్యాలకు అనువైన వనరులు ఎన్నో ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల చారిత్రక, సాంస్కతిక, ఆధ్యాత్మిక ప్రాంతాలు, వారసత్వ కట్టడాలు, సహజ జల వనరులు, నల్లమల అడవులు, కొండలు, కోనలు, కోటలు, ఇలా ప్రకృతి రమణీయతను ఆస్వాదించే ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని, వాటని మరింత అభివృద్ధి చేసేందుకు పర్యాటక, ఆతిధ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండ్రస్టీ ఆద్వర్యంలో పర్యాటక శాఖ సహకారంతో నిర్వహించిన జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు వివిధ డిజైన్లతో విభిన్నంగా రూపొందించిన ఫ్లోరల్ డెకరేషన్ స్టాళ్లను మంత్రి సందర్శించారు. భాష, సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి, భారతనాట్యం, కథక్, మోహిని అట్టం, పేరిణి, ఫ్యూజన్ సంప్రదాయాలు ఒక్క చోట మేళవించి రూపొందించిన వైసుదైవ కుటుంబం అనే నృత్య రూపకం అహుతులను అలరించింది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను అభినందించారు. ఈ సమ్మేళనంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో, అన్నిరంగాల్లో సమ్మిళిత అభివృద్ధి సాధించడమే సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ఇందుకనుగుణంగానే పర్యాటక, ఆతిధ్య రంగాల అభివృద్ధికి విధివిధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. సుస్థిరమైన, స్థితిస్థాపక, సమ్మిళిత పర్యాటక రంగాన్ని రూపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలకు మద్దతునివ్వాలని పెట్టుబడిదారులకు, తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండ్రస్టీకి మంత్రి పిలుపునిచ్చారు. ఇండియాలోని బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ల జాబితాలో తెలంగాణ రాష్ట్రానికి ఆ జాబితాలో చోటు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. డెస్టినేషన్ వెడ్డింగ్ కు తెలంగాణ గమ్యస్థానంగా ఉన్నప్పటికీ, మ్యారేజ్ సీజన్ లో హైదరాబాద్, దాని చుట్టు పక్కలా ప్రాంతాల్లోని ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, రిసార్టులు కిక్కిరిసి పోతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకు పర్యాటక శాఖ కృషి చేస్తుందని తెలంగాణ నలుమూలల ఉన్న పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని, దీంట్లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండ్రస్టీ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వివాహ వేడుకల్లో స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలు, నృత్యరీతులకు ప్రాధన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం గోవాకు ఏ మాత్రం తీసిపోదని, సముద్రానికి బదులు శ్రీశైలం వయా సోమశిల, నాగర్జున సాగర్ వరకు ఉన్న 160 కిలోమీటర్ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నదీ తీరాన దట్టమైన అడువులు, వన్యప్రాణులు, జలపాతాలు అనేకం ఉన్నాయని, వీటిని వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు సీయం రేంవత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ ను విశ్వనగరంగా అభివృద్ధి చేస్తున్నామని, లండన్ థేమ్స్ నదీ తరహాలో 70 వేల కోట్లతో మూసి సుందరీకరణ పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ రమేష్ నాయుడు, పర్యాటక శాఖ డైరెక్టర్ కె. నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, హైటెక్స్ హెడ్ శ్రీకాంత్, %ూ×బొూజ% కన్వీనర్ శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ కన్వీనర్ రామ్ కె ముప్పన, %ఖజజు×% ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కో-కన్వీనర్లు హిరీష్ రెడ్డి, కుమార్ రాజా, డాక్టర్ సౌరభ్ సురేఖ, సుధాకర్ యరబడి, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

- ■పార్టీ, పార్టీయేతర ప్రముఖులతో సమాలోచనలు
- ■కార్యకర్తలు, అనుబంధ సంఘాలకు శిక్షణ శిబిరాలు




హైదరాబాద్,జూన్ 14 : రాష్ట్రంలో మారిన పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తు కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయటంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మేధో మథనం చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో పార్టీపరంగా చేపట్టాల్సిన రాజకీయ కార్యాచరణపై సుదీర్ఘంగా సమాలోచనలు చేస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు. వివిధ రంగాల ప్రముఖులు, మేధావులు, సహచర ఉద్యమకారులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, లోక్‌సభ మాజీ సభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల మాజీ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులతో పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా సమాలోచనలు జరుపుతున్నట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి.

**త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం**

నాలుగైదు రోజులుగా వివిధ రంగాల ప్రముఖులు, ఉద్యమకారులు, మేధావులు, పార్టీ నేతల నుంచి వస్తున్న సూచనలను పరిగణనలోకి తీసుకొని, వాటిని పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముందు చర్చకు పెట్టి అనంతరం భవిష్యత్తు కార్యాచరణకు రూపకల్పన చేయాలనే ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్టు సమాచారం. పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, లోక్‌సభ మాజీ సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల మాజీ చైర్మన్లతో త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆయన సన్నిహితవర్గాలు తెలిపాయి. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, పార్టీ ప్రధాన కమిటీతోపాటు పార్టీ అనుబంధ కమిటీలకు శిక్షణా శిబిరాలు నిర్వహించాలని గతంలో అనుకున్నప్పటికీ, అధికారంలో ఉన్నప్పుడు నిత్యం పాలనపై దృష్టి సారించడం వల్ల వాటిని నిర్వహించలేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అన్ని స్థాయిల శ్రేణులకు శిక్షణా తరగతులు నిర్వహించే విషయాన్ని పరిశీలించాలని పార్టీ నేతలు కొందరు కేసీఆర్‌కు సూచించినట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజలు పెదవి విరుపుతో ఉన్నారు. వేచి చూసే ధోరణిలో ఉన్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం ఏమిటి? తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలేమిటి? తెలంగాణ హక్కులకు కలుగుతున్న భంగం, వాటి పరిరక్షణకు పార్టీగా అనుసరించాల్సిన వ్యూహం ఏమిటి? తదితర అంశాలపై పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చర్చించి అందుకు అనువైన కార్యాచరణను రూపొందించేందుకు బీఆర్ఎస్ పార్టీ రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. తెలంగాణను సాధించి అభివృద్ధిలో అగ్రపథంలో నిలిపామని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేయనున్నట్టు తెలిసింది.

# జులై 7 నుంచి బోనాలు పండుగ



హైదరాబాద్: నగరంలో జులై 7 నుంచి బోనాలు వేడుకలు జరుగనున్నాయి. గోల్కొండలోని జగదాంబికా గుడిలో మొదలు కానున్నది. హిందువుల క్యాలండర్ ప్రకారం ఆషాడంలో బోనాలు మొదలవుతాయి. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుంది. భక్తులు అమ్మవారికి నైవేద్యం పెడతారు. అలంకరించిన కుండల్లో సమర్పిస్తారు. హైదరాబాద్ నగరంలో ప్రతి ఏడాది బోనాలు మూడు దశలలో జరుగుతుంది. వాటిని గోల్కొండ బోనాలు, లష్కర్ బోనాలు, ఉజ్జయినీ మహంకాళి బోనాలు అని జరుపుకుంటారు. హైదరాబాద్ లోని హరీబౌలి లో ఉన్న శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి గుడి, లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి గుడిలో బోనాల ఉత్సవాలు ముగుస్తాయి. 150 ఏళ్ల క్రితం కలరా మహమ్మారి రావడంతో తొలిసారి ఈ బోనాలు పండుగ వేడుకలు జరుపుకున్నారని కథనం. మహంకాళి అమ్మవారి ఆగ్రహం కారణంగానే నాడు కలరా వ్యాపించిందని ఓ నమ్మకం. అప్పటి నుంచి అమ్మవారికి బోనాలు వేడుకలు జరుపుకుంటున్నారు హైదరాబాద్ నగర ప్రజలు.





# ప్రజావాణిలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 702

హైదరాబాద్, జూన్ 14:: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలతో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 175, పంచాయతి రాజ్, గ్రామిణాభివృద్ధి శాఖకు సంబందించి 60 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 54, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 51, హోం శాఖకు సంబందించి 38 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 374 అందినట్లు అధికారులు తెలిపారు.

ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించండం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు

# పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

- ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ప్రస్తుతం ఉన్న వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి.
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన




హైదరాబాద్: దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ -ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని ,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్కు నుండి భారీ ర్యాలీ అనంతరం నిరసన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజులు మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణవే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్,మమత, వీరభద్రం, కె.అశోక్ రెడ్డి, ఉపాధ్యాక్షులు ప్రశాంత్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, లెనిన్ గువేరా,మందా శ్రీకాంత్, యార ప్రశాంత్, తారాసింగ్, జె.రమేష్,విఘ్నేష్, వినోద్, ప్రశాంత్, అరవింద్, శ్రీజ, మహేష్,నరహరి, ఎల్.రాజు, టి.రవి, స్టాలిన్, భరత్, సాయికృష్ణ, అభినవ్,సుష్మ, సుమ, నందిని, తదితరులు పాల్గొన్నారు


# పలక బలపం పట్టిన ఎమ్మెల్యే

**- బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి**




తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 14: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని పాఠశాలలో నిర్వహిచిన బడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమన్నీ ప్రారంభించారు. అనంతరం శాసన సభ్యులు పాఠశాల సిబ్బంది తో పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు . శాసన సభ్యులు సరదాగా పిల్లలతో కింద కూర్చుని ముచ్చటించి వారికి కొన్ని ప్రశ్నలు అడిగారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్.వైస్ చైర్మన్ శంకర్ సెట్.మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి.మండల మైనారిటీ అధ్యక్షుడు తహెర్.శంకర్ ముదిరాజ్. మాజీ ఎంపీటీసీ తాజ్.కౌన్సిలర్లు మజీద్ సాయిలుజ్ సంగమేష్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 14: రాజీపేట్ గ్రామంలో ముదిరాజ్ సోదరుల ఆహ్వానం మేరకు పెద్దమ్మ తల్లి దేవాలయ 3వ వార్షికోత్సవం లో భాగంగా అమ్మ వారి కల్యాణ మహొత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి ఈ సందర్భంగా ముదిరాజ్ సోదరులు ఎమ్మెల్సీ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట స్థానిక ఎంపీపీ నారాయణ రెడ్డి గారు, ఎంపీటీసీలు దుర్గారావు, సిద్దిరెడ్డి మాజీ సర్పంచ్ సాయగౌడ్, యమిరెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీను నాయక్, నార్ల సాయిలు మండల నాయకులు గోపాల్ రావు కార్యకర్తలు పాండురగరావు, బాబాగౌడ్,సయ్యద్ అలీ, ఆంజనేయులు, సంతోష్ గౌడ్ మరియు ముదిరాజ్ సంఘం నాయకులు గోపాల్, కిషన్, రాములు, నల్లపోచయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

## ద్వేషం,అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూమతం సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించిన జై భారత్ ప్రతినిధులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 14): ఈ నెల19వ తేదిన హైదరాబాద్ లో జరుగనున్న ద్వేషం, అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూమతం సమ్మేళనం, జైభారత్ పబ్లికేషన్స్ ప్రచురించిన 'అందరికీ శ్రీహరే అంతరాత్మ' పుస్తక ఆవిష్కరణకి సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను అచంపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం జై భారత్ ప్రతినిధులు వివిధ దేవాలయాల ప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దశరధి శివ ప్రసాద్ మాట్లాడుతూ సనాతనమని చెప్పే హిందూమతం – వివిధ విశ్వాసాలు, జీవన విధానాల సహజీవనంతో కూడిన ఒక విశాలమైన వ్యవస్థ అన్నారు. వాటిలోని అసమానతలు అంతానికి అందరు సమిష్టిగా కృషి చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ స్రవంతులకు సంబందించిన ప్రముఖులు హాజరు అవుతున్నాట్టు తెలిపారు. జూన్ 19న హైదరాబాదు లో జరిగే సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో జై భారత్ లక్ష్మేశ్వర్. దున్న,రేణు శివ,శ్రీను రాజు పంబాల,తదితరులు నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విక్స్ మాత్ర పరిమాణం పెంపు

దాదాపు రెండు దశాబ్దాల అనంతరం విక్స్ కాఫ్ డ్రాప్స్ తొలి సారిగా 'డబుల్ పవర్డ్ ట్రాన్స్‌ఫర్మేషన్'ను విడుదల చేసినట్లు తెలిపింది. నేచురా, విక్స్ స్టీమ్ పాడ్స్, విక్స్ రోల్ ఆన్ అనంతరం గత 15 నెలల్లో భారతదేశం కోసం విక్స్ 4వ ఆవిష్కరణ అని పిఅండ్‌జి ఇండియా ప్రతినిధి సాహిల్ సేథీ తెలిపారు. కొన్ని దశాబ్దాల అనంతరం విక్స్ డబుల్ పవర్ కాఫ్ డ్రాప్స్‌ను విడుదల చేస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వకుండా మొండి చేయి

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించకుండా వేధిస్తున్న అధికారులు మరియు కాంట్రాక్టర్ వెంటనే జీతాలు చెల్లించి సదరు కాంట్రాక్టర్ మరియు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న బాధ్యులను శిక్షించాలని ఎ.ఐ.టి.యు.సి మరియు అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్. వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్స్ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో జనరల్ హాస్పిటల్ ముందు శుక్రవారం కార్మికులు ధర్నా చేశారు. కార్మికులకు అఖిలపక్ష ఐక్యవేదిక మద్దతు తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ .... జిల్లా ఆస్పత్రిలో రెండు సంవత్సరాలుగా కార్మికుల పేరిట జీతాలు మాయం కావడం జరుగుతుందని దానిపై ఎంక్వయిరీ చేయాలని పలుమార్లు ఐక్యవేదిక కోరిందని, కానీ విచారణ పేరుతో కార్మికుల వేతనాలు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. 148 మంది కార్మికులు పనిచేస్తున్నట్లుగా చూయిస్తూ వారి జీతాలు మాయం చేయడం జరిగిందని, కొందరు వారిని నియమిస్తూ వారి జీవితాలు తీసుకున్నట్లుగా తెలిసిందని, వారి అకౌంట్లో డబ్బులను పరిశీలిస్తే తెలుస్తుందని తెలుపుతూ, ఎంక్వయిరీ పేరుతో మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో స్కూలు ఓపెన్ అయ్యే టైములో డబ్బులు




లేక అల్లాడుతున్న కార్మికులు ఈరోజు ధర్నా చేయడం జరిగింది వారికి మద్దతుగా ఏ.ఐ.సీ.యూ.సీ రాష్ట్ర నాయకులు సురేష్ జిల్లా నాయకులు, గోపాలకృష్ణ, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, ఎస్సీ, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు తదితరులు మద్దతు తెలుపుతూ వెంటనే వారి వేతనాలు చెల్లించి ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలను విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ అంబులెన్స్ ను మరియు ఆస్పత్రిలోని పాత మరియు కొత్త ఇనుప మంచాలు, తదితరు సామాన్లు టెండర్ లేకుండా అమ్ముకున్నారని వాటిపై విచారణ చేసి దోషులను శిక్షించాలని, ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. వెంటనే జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు దీనిపై చర్యలు తీసుకోవాలని బాధ్యులను శిక్షించాలని లేనియెడల ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని తెలిపారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ .బాలస్వామి.**

తెలంగాణ కెరటం, ,ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 14: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో మాట్లాడుతూ.పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ పశువుల రవాణా నివారణకు జిల్లాలో 3 చెక్పోస్ట్ లను ఏర్పాటు చేసినామని, పశువుల రవాణా చేసే వ్యక్తులు పశువుల ట్రాన్స్పోర్ట్ కు సంబందించిన అన్ని రకాల నియమ నిబంధనలు పాటించాలని, బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, లేత దూడల రవాణా చేయవద్దు అని, రవాణా చేయు పశువులకు ఫిట్ ఫర్ ట్రాన్స్పోర్ట్ సర్టిఫికెట్ ఖచ్చితంగా కల్గి ఉండాలని, జంతువులను రవాణా చేసే వ్యాపారులు పరిమితిని మించి జంతువులను ఒకే వాహనం లో తరలించవద్దు అని, జంతువుకు జంతువుకు దూరం ఖచ్చితంగా పాటించాలని, పోలీస్ సిబ్బంది కూడా ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా అన్ని వాహనాలు తనిఖీలు చేయాలని అన్నారు.



# నేను బ్రతికున్నంత వరకు బి ఆర్ ఎస్ పార్టీ తోనే ఉంటా.

- **కాంగ్రెస్ పార్టీలో చేరితే చైర్మన్ పదవి నీకు ఉంటుందన్నారు.**
- **పదవి కోసం పార్టీ మారను.**
- **ఉద్యమకారున్ని అవిశ్వాస తీర్మానం పెట్టి అవమానించారు.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(జూన్ 14): ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమకారుడుగా తెలంగాణ కోసం పోరాడుతూ అంచలంచలుగా ఎదిగానని, నేను బ్రతికున్నంత వరకు బి ఆర్ ఎస్ పార్టీ తోనే ఉంటానని, చైర్మన్ పదవి కావాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకునే వాడినని, నాకు పదవి ముఖ్యం కాదని పార్టీ నాకు ముఖ్యమని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ చౌరస్తాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం పెట్టి కాంగ్రెస్ పార్టీ నేతలు ఉద్యమకారున్ని అవమానించారని, గత కొన్ని రోజుల క్రితం తెలంగాణ ఉద్యమ కారుని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ వారు అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం టిఆర్ఎస్ జండా పట్టానని నేను చనిపోతే నా పార్థివ దేహం పై పార్టీ టిఆర్ఎస్ జండా కప్పి దాన సంస్కారాలు చేయాలని కోరారు. టిఆర్ఎస్ జండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్




పార్టీలోకి వెళ్లలేదని అన్నారు. చైర్మన్ గా ఉన్న తన వెంట ఉండి సహకరించిన కౌన్సిలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆకృత్యాలు దౌర్జన్యాలు ఇంకా ఎంతో కాలం సాగవు అని, మధ్యతరగతి నుండి వచ్చిన తనను తీవ్రంగా అవిశ్వాస తీర్మానం పెట్టి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫిల్టర్ బెడ్ ను త్వరలోనే వాడుకలోకి తెస్తాం

**- స్థానిక కాంగ్రెస్ నాయకుల డిమాండ్ పై స్పందించిన వనపర్తి శాసనసభ్యులు**




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పెబ్బేరు: శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని గత కొన్ని రోజులుగా నిరుపయోగంగా వున్న త్రాగు నీటి ఫిల్టర్ బెడ్ ను స్థానిక కాంగ్రెస్ నాయకుల వినతి మేరకు నేడు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సందర్శించి, పెబ్బేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణమని, ప్రజల నిత్యావసర సమస్య అయినా త్రాగు నీటి ని అందించే ప్రధాన వనరు ఫిల్టర్ బెడ్ అని, ప్రస్తుతం నిరుపయోగ్యంగా వున్న ఇట్టి ఫిల్టర్ బెడ్ ను తక్షణమే సంబంధిత అధికారులు ఎస్టిమేషన్ వేయించి నివేదిక ఇవ్వాలని కోరారు,త్వరలోనే వాడుకలోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ నాయకులు రాములు యాదవ్,దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు,షకీల్, భాను ప్రకాష్ రెడ్డి,,సర్వేష్, మాలపల్లి రామన్ గౌడ్, మండలం నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, వీరాస్వామి, నాయుడు, రాం రెడ్డి,రంగన్న యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# రూ.35 నుంచి రూ.4వేలకు పెరిగిన పింఛను



ఎన్టీఆర్ హయాంలోనే మొట్టమొదటిసారి సామాజిక భద్రత పింఛన్లు ప్రారంభమయ్యాయి. రూ. 35తో ఆయన ఈ పథకాన్ని మొదలుపెట్టారు. దాన్ని చంద్రబాబు రూ. 75కు పెంచారు. రాష్ట్రవిభజన తర్వాత రూ. 200గా ఉన్న పింఛన్లను తొలుత రూ. 1,000కి, తర్వాత రూ. 2వేలకు పెంచారు. కానీ గత ప్రభుత్వం ఐదేళ్లలో విడతల వారీగా రూ.వెయ్యి మాత్రమే పెంచింది. ప్రస్తుతం కూటమి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పింఛను రూ. 4వేలకు పెంచింది.

## ఈద్గ కబ్రస్థాన్ సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14: కామారెడ్డి పటంలోని కోర్ట్ రోడ్ లోని గల ఉన్నా ఈద్గ-కబ్రస్థాన్ సందర్శించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ సోమవారం బక్రీద్ పండుగ ఉన్నందున పూర్తిస్థాయిలో నీటి సమస్య మరియు టెంట్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలోని. వైస్ చైర్ పర్సన్ ఉర్దూండ వనిత మున్సిపల్ ముస్లిం కమిటీ మెంబర్స్, మజీద్ సదర్ ఫారూఖ్, మరియు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, చాట్ల రాజేశ్వర్, సయ్యద్ అన్వర్ హైమద్, పంపరి శ్రీనివాస్, మహమ్మద్ ఇషాక్ షేరు, మమత సాయిబాబా, హాఫీస్ మిర్జా బాగ్, ఎండి సలీం, చాట్ల వంశీకృష్ణ,ఎండి లడ్డు, ఎండి యామిన్, మరియు లక్ష్మీనారాయణ, జమీర్, ఇమ్రాన్, మున్సిపల్ అధికారులు, భవాని, రవీందర్, పాల్గొన్నారు


# ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మోపతయ్య.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, (జూన్ 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పై బి ఆర్ ఎస్ నేతలు ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య అన్నారు. అచ్చంపేట మున్సిపాలిటీలో పట్టణ అభివృద్ధికి ఇబ్బందులు కలిగించడంతో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగిందని, అవిశ్వాస తీర్మానంలో చైర్మన్ నెగకపోవడంతో అధికారం కోల్పోయి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గువ్వల బాలరాజుకు బీసీ నేతలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం చట్టబద్ధంగా జరిగిందని అన్నారు.

## అపర భగీరథుడు పట్టు వదలని విక్రమార్కుడు ప్రజా సేవకుడు రైతు పక్షపాతి ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14: ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ఎలాగైనా కాళేశ్వరం ప్యాకేజీ 20. 21. 22.(ప్రాణహిత చేవెళ్ల) ప్రాజెక్టు పూర్తి చేసి కామారెడ్డి జిల్లా రైతులకు రెండు లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే ధ్యేయంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పనులు ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి అవుతే కాంగ్రెస్ పార్టీకి షబ్బీర్ అలీ కి పేరు వస్తుందని దానిపై కక్ష కట్టి, ఏలాంటి నిధులు విడుదల చేయకుండా తొక్కి పెట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎట్టి పరిస్థితుల్లో తను కలలుగన్న ప్రాజెక్ట్ ప్రాణహిత చేవెళ్ల 20. 21 .22 పూర్తి చేయాలని పట్టుదలతో ప్రతిరోజు అధికారులతో ముఖ్యమంత్రితో మంత్రులతో ప్రాజెక్టు విషయంలో చర్చలు జరుపుతూనే ఉన్నారు ఈరోజు తన నివాసంలో ఇరిగేషన్ %జజు% శ్రీనివాస్,%జుజు% మల్లేష్ పోచమల్లు, వారి బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు అతి త్వరలో ప్రభుత్వం చే నిధులు ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్నారు.

# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కంగ్టి

సంగారెడ్డిజిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 14: కంగ్టి మండలంలోని తుర్కవడగమ గ్రామంలో గల పాఠశాలలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమన్నీ ప్రారంభించారు. అనంతరం శాసన సభ్యులు పాఠశాల సిబ్బంది తో పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలల్ని విజవంతం చేద్దామని దానికోసం ఎలాంటి సహకారం కావాలన్న చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. శాసన సభ్యులు సరదాగా పిల్లలతో కింద కూర్చుని ముచ్చటించి వారికి కొన్ని ప్రశ్నలు అడిగారు కొంత మంది పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు MDO సత్తయ్య. MEO శంకర్. MRO విద్యాసాగర్. ప్రధానోపాధ్యాలు కిషన్. ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి. జడ్పీటీసీ ఆంజనేయులు మాజీ ఎంపీపీ నాగన్న. మాజీ సర్పంచ్ లక్ష్మీ బాయ్. ఎంపీటీసీ మొగలప్ప మనిక్ రెడ్డి. డీసీసీ ఛైర్మెన్ మరోతి రెడ్డి. పండరీ రెడ్డి. భోజి రెడ్డి. కాలే రాజు. విశ్వనాథ్ డేవిడ్. చంద్రప్ప ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# టిపిసిసి అధ్యక్షునిగా శ్రీధర్ బాబును నియమించాలి

**- సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందె మారుతి బాపూజీ**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,14 : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన అధ్యక్షుని ఎంపికకు కసరత్తు ప్రారంభించిన సందర్భంగా అనుభవజ్ఞులు, సౌమ్యులు, వివాద రహితులైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును పీసీసీ అధ్యక్షుడిగా నియమించాలని కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అందె మారుతి బాపూజీ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్దే ప్రామాణికంగా తీసుకొని సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా పార్టీలో సీనియర్ నాయకులైన శ్రీధర్ బాబునే పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించాలని పేర్కొన్నారు.




# ఓపెన్ స్కూల్ టెన్త్ లో 13వ స్థానం ఇంటర్మీడియట్లో 16 వ స్థానం గా నిలిచిన జిల్లా

**- డి ఈ వో గోవిందరాజులు.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 14): గురువారం విడుదలైన ఓపెన్ స్కూల్ ఫలితాలలో ఎస్ఎస్సి అందు నాగర్ కర్నూల్ జిల్లా 13వ స్థానంలో మరియు ఇంటర్మీడియట్ అందు 16వ స్థానంలో నిలిచిందని డిఇఓ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్మీడియట్పరీక్షలకు 650 మంది అభ్యర్థులు హాజరుకాగా 365 మంది ఉత్తీర్ణత సాధించారని, అదేవిధంగా 10వ తరగతి పరీక్షలకు 499 మంది హాజరుకాగా 276 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఎవరైనా విద్యార్థులు రీకౌంటింగ్ కోసము అప్లై చేసుకోదలిస్తే ఇంటర్మీడియట్ కి 400 ఎస్సీ



కి 350 రూపాయలు మీసేవ ద్వారా చెల్లించి ఆ నదుపాయాన్ని వినియోగించుకోగలరని. రి వెరిఫికేషన్ మరియు ఫోటో కాపీ ఆఫ్ ది ఆన్సర్ స్క్రిప్ట్ కావలసిన వాళ్లు మీ సేవ ద్వారా 1200 రూపాయలు చెల్లించి ఈ నదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివ ప్రసాద్ ను మరింత సమాచారానికై సంబంధిత పాఠశాలల ఓపెన్ నస్కూల్ కోఆర్డినేటర్లను సంప్రదించాలని సూచించారు.

# రైతులు ప్రభుత్వం సూచించిన విత్తనాలనే వాడాలి-చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్....



తెలంగాణ కెరటం న్యూస్, చేగుంట మండల ప్రతినిధి, జూన్ 14 2024: చేగుంట.. రైతులు ప్రభుత్వం సూచించిన విత్తనాల్ని వాడాలని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని మల్లికార్జున ఆగ్రో కెమికల్ ఫెర్టిలైజర్స్ సీడ్స్ షాపు వద్ద చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ రైతులకు విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ఏ రకమైన విత్తనాలు తీసుకున్న వాటికి సంబంధించిన బ్యాగు మరియు దుకాణం రసీదు తప్పకుండా భద్రంగా ఉంచుకోవాలి. లూజుగా ఉన్న విత్తనాలను తీసుకోరాదు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన దుకాణాల్లోని నాణ్యమైన విత్తనాలను తీసుకోవాలని చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా భీమ్రావుపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ రైతు బోయిన భూషణంకు 10 బస్తాల వరి విత్తనాలను చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని కసాన్పల్లి శ్రీకాంత్, గొల్లపల్లి ఎంపిటిసి బింగి గణేష్, సొసైటీ డైరెక్టర్ రఘురాములు, చందాయిపేట మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, భీమ్రావుపల్లి మాజీ వార్డ్ మెంబర్ బోయిని భాషణం, చేగుంట సొసైటీ మాజీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమం మరియు మెడికల్ ఎడ్యుకేషన్ మంత్రిగా సత్యకుమార్ యాదవ్.



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమం మరియు మెడికల్ ఎడ్యుకేషన్ మంత్రిగా ధర్మవరం ఎమ్మెల్యే శ్రీ వై.సత్యకుమార్ యాదవ్ నియమితులయ్యారు. ధర్మవరం చేరిన అనతికాలంలోనే ప్రజలకు చేరువై అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా రాష్ట్ర మంత్రి పదవిని దక్కించుకున్నారు. అది కూడా వైద్య ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖను సొంతం చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయన సేవలు ఎంతైనా అవసరం. ఆనారోగ్యంతో ఉన్న ఆరోగ్య శాఖకు సత్యకుమార్ యాదవ్ చికిత్స చేయాల్సి ఉంది. ప్రజలకు ప్రత్యక్షంగా సేవచేయాలంటే వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సాధ్యం. అనతికాలంలోనే అందరి మన్ననలు పొందిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు.

# ప్రతి ఒక్కరు వీధిగా రక్తదానం చేయాలి.

**- పొన్నెము ప్రభాకర్,రాష్ట్ర రవాణా బి.సి.వెల్ఫేర్ శాఖమాత్యులు.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 14: రక్తదానం ప్రాణదానమని ఆపదలో ఉన్నవారికి రక్తదాత మానవత్వంతో చేసిన రక్తదానం ముగ్గురి నుండి నలుగురి ప్రాణాలను కాపాడుతుందని అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్ సంస్కృతి భవన్లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత 20 సంవత్సరాలుగా రక్తదానం చేస్తున్న రక్తదాతలను వారి అమూల్యమైన సేవలను గుర్తించడానికి అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణలోని 33 జిల్లాలలో కలిగిన రెడ్ క్రాస్ శాఖల నుండి ఎక్కువసార్లు రక్తదానం చేసి రక్తదాన శిబిరాలను నిర్వహించిన ప్రోత్సాకులకు అవార్డులను ఇచ్చి గుర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో గవర్నర్ రాధాకృష్ణన్ వ్యక్తిగత కార్యదర్శి బి వెంకటేశం పాల్గొని ఇటీవల కాలంలో రక్తదానం చాలా ప్రాముఖ్యతను ఆవశ్యకతను పొందిందని గర్భిణీ స్త్రీలకు, తలసీమియా వ్యాధిగ్రస్తులకు రహదారుల పైన ఆక్సిడెంట్ల వలన రక్తము అవసరం ఉన్నవారికి రక్తదాతలు వారి మానవత్వం నిరూపించి రక్త దానము చేసి వారి ప్రాణాలను కాపాటంలో ముందుంటున్నారని, అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో రక్తనిధి కేంద్రాలను స్థాపించి రోగులకు అవసరం ఉన్నవారికి సేవలు అందిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎస్టినో మాట్లాడుతూ రక్తం కుటుంబంగా తయారు చేయడం కుదరదని 18 సంవత్సరంలో పైబడిన ఎవరైనా ముఖ్యంగా యువతీ యువకులు సంవత్సర కాలంలో మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కే సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అవసరం ఉన్న సమయంలో రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ మాజీ ఐఏఎస్ ఆఫీసర్ అజయ్ మిశ్రా గారు మాట్లాడుతూ రాష్ట్ర రెడ్ క్రాస్ శాఖ ద్వారా నిర్వహింపబడిన కేంద్రాల ద్వారా రక్తం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సంవత్సర కాలంగా నిర్వహించిన రక్తనిధి కేంద్రాల సేవలను వివరించారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోటిరెడ్డి ,జూనియర్ రెడ్ క్రాస్ పూర్తి రెడ్ క్రాస్ కన్వీనర్లు శ్రీనివాసరావు రమేష్ మియాపురం ఒంటరి శ్రీనివాస్ రెడ్డి మెదక్ శాఖ రాష్ట్ర ప్రతినిధి సింగం శ్రీనివాసరావు మరియు వివిధ జిల్లాల నుండి పాల్గొన్న జిల్లా చైర్మన్లు మెదక్ శాఖ నుండి అత్యధిక 53 సార్లు రక్తదానం చేసి రక్త దానము, అవయవ దానము పై అవగాహన కార్యక్రమములు నిర్వహిస్తున్న లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్రెడ్డిని, అత్యధిక రక్తదాన శిబిరంల నిర్వహణకు కృషిచేసి 1095 యూనిట్లకు ప్రోత్సాహించిన తోగరు సుభాష్ చంద్రబోస్ అవార్డు గ్రహీతలను అభినందించారు.

# ఆశావర్కర్ల రాత పరీక్ష నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

**- ఆశా వర్కర్ల సంఘం జిల్లా నాయకురాలు పాకాల జయ**

**- ప్రతి నేల 2వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్.**

తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జూన్(14): ఆశా వర్కర్లకు రాత పరీక్ష నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్ల జిల్లా సంఘం నాయకురాలు పాకాల జయ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశావర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణలు పొందారు. రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బిపి షుగర్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు వీటితోపాటు గర్భిణీ,బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశావర్కర్లు కీలకపాత్ర పోషించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది ఇన్ని పనులు నిర్వహిస్తూ ఇంత అనుభవం ఉన్న ఆశావర్కర్లకు మళ్లీ కొత్తగా రాత పరీక్షలు నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. దీంతో ప్రభుత్వం ఉనికి తగ్గి 2023 జూన్ 5న జరిగిన ఆశాల టెలి కాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశాల ఎగ్జామ్ రద్దు చేస్తున్నమని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు. ఎన్నికల అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చినట్టు ఆశాలకు ప్రతినెల రెండవ తేదీన పారితోషకాలు చెల్లించాలని జయ డిమాండ్ చేశారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలి. టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్, ఓపెనింగ్ ఇంటర్, డిగ్రీ, టెట్టు గ్రూపు ఒకటి, రెండు తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని. ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి రేసులో రాంచందర్ రావు..?

- ఢిల్లీలో మంతనాలు జరుగుతున్నదిష్టానం ?
- ప్రతిపక్ష పార్టీల్లోనూ అజాతశత్రువుగా మచ్చలేని నాయకుడిగా పేరున్న వ్యక్తి.
- ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ అధ్యక్షునిగా అనేక సేవలందించారు.
- రంగారెడ్డి మహబూబ్నగర్ హైదరాబాద్ ఎమ్మెల్సీగా సేవలందించారు.
- మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి గా అల్వాల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పొందారు...?
- జాతీయస్థాయి నుండి రాష్ట్రాల దాకా వివిధ ఎన్నికల్లో ఇన్చార్జిగా పనిచేసి అనుభవం ఉంది..



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో: తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తోపాటు సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు పేరును అధిష్టానం పరిశీలిస్తుంది ఆయనను హుటా హుటిన ఢిల్లీకి రమ్మని పిలుపు రావడంతో ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు పార్టీ ఇచ్చిన బాధ్యతలు అనేక హోదాల్లో విజయవంతంగా పనిచేసిన రాంచందర్ రావు ఈటల కోసం తాను గతంలో పోటీ చేసిన మల్కాజ్ గిరి ఎంపి స్థానాన్ని ఈటల కోసం వదులుకున్నారు ఆయనకు హై కమాండ్ మేమున్నామని భరోసానిచ్చింది ఆయన పేరును తెలంగాణ అధ్యక్షునిగా నిర్ణయించేందుకు హైకమాండ్ తీవ్రంగా పరిగణిస్తోంది పార్టీ హైకమాండ్ ఆఫర్ చేస్తే రాంచందర్ రావు కూడా ఆ పదవిని చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గతంలో రాంచందర్ రావు మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసి విఫలమయ్యారు. అయితే ఈసారి రాంచందర్ రావుకు పార్టీ ఎక్కడ టిక్కెట్ ఇవ్వలేదు. ఆ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఈటల రాజేందర్ తనకు తెలిసిన వర్గాల ద్వారా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

ఏది ఏమైనా సౌమ్యుడు సీనియర్ బిజెపి నాయకులు పార్టీని నమ్ముకుని ఇన్నాళ్లుగా కష్టపడుతున్న ఎన్ రామచంద్ర రావు కు అధ్యక్ష పదవి వస్తే వ్యతిరేకించే వర్గమే ఉండదంటూ ఆయనకు వస్తే అన్ని వర్గాలు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉంటాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# మెంగరం చేపల సొసైటికి వృత్తి నైపుణ్య పరీక్షలతో సంబరాలు- జిల్లా అధ్యక్షులు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి: కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రము లోని మేన్గరం గ్రామంలో గురువారం ముద్ధిరాజు మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ముదిరాజ్ మస్త్య కార్మికునికి మెంబర్ షిప్ ఇస్తూ నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. జిల్లాలో అనేక గ్రామాల్లో చెరువుల శిఖం అధికంగా ఉన్న ,మెంబర్ షిప్ ఇవ్వడానికి రకరకాల కొర్రీలతో జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి న్యాయస్థానానికి వెంటనే ఇవ్వాలని కోరారు.

రాష్ట్రంలో న్యాయంగా ముద్ధిరాజులకు దక్కాల్సిన హక్కులను తమ జాతికి ఇవ్వాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వం పై వుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీష్ అధికారి వరదారెడ్డి, మస్త్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కోపరేటివ్ అధికారి శ్రీనివాస్ ,తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు తూర్పు రాజు ముదిరాజ్ , లింగంపేట అధ్యక్షుడు సాయికుమార్ ముదిరాజ్ మేన్గారం అధ్యక్షులు పర్వయ్య ముదిరాజ్,సంగాణి బాబా ముదిరాజ్ ,బాలయ్య ముదిరాజ్ ,బొల్లారం సాయులు ముదిరాజ్ , లక్ష్మీనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ లో కేంద్ర మంత్రి ని కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 14: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ ను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు శుక్రవారం ఢిల్లీ లో కలిసారు. కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్బంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఆయనకు సన్మానం చేసారు. అనంతరం మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. కరీంనగర్ కౌన్సిలర్ గా రాజకీయ ప్రస్థానం ప్రారభించి ప్రజల మద్దతుతో కరీంనగర్ ఎంపీ గా గెలిచిన సంజయ్ కు కేంద్ర మంత్రి స్థాయిని కల్పించిన బీజేపీ కి ప్రజలు జేజేలు పలుకుతున్నారని మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## గోవధ నిషేధించి గోవులను రక్షించాలని ఆర్డీవోకు వినతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 14): బక్రీద్ పండగ సందర్భంగా అక్రమ గోవుల తరలింపు అరికట్టి, గోవదను నిషేధించి గోవులను రక్షించాలని కోరుతూ శుక్రవారం పట్టణ గోరక్ష దళ్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం గో రక్ష దళ్ సంఘం నాయకులు అనిల్ రెడ్డి మాట్లాడుతూ గోవధ నిషేధం హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని గోవులను హిందువులు దేవతగా పూజిస్తారని అట్టి గోవులను వధించడం చట్ట వ్యతిరేకమని అన్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా గోవులను తరలిస్తున్నారని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిపారు.

## నవాబుపేట కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా ఠాగూర్ నరేందర్ సింగ్ ఎన్నిక...

**- చైర్మన్ రాజేశ్వర్ రావు సహకారంతో డెయిరీని మరింత అభివృద్ధి చేస్తా..**




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 14: మండలంలోని నవాబుపేట గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా ఠాగూర్ నరేందర్ సింగ్,డైరెక్టర్లుగా గూళ్ల నాగరాజు,మర్రి ఐలేష్ యాదవ్ లు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రూట్ సూపర్వైజర్ సీతా రవి తెలిపారు. ఈ సందర్భంగా ఠాగూర్ నరేందర్ సింగ్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని, డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర డెయిరీలకు ఆదర్శంగా నిలుస్తుందని నరేందర్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు.

తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు,పాల ఉత్పత్తిదారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం డైరెక్టర్లు సంధి రాంరెడ్డి,గుల్ల రవి,పోతారవేని రాజయ్య యాదవ్,మంద రవీందర్ పటేల్,కాసావేని రాజయ్య,మర్రి బాలయ్య,దండి చంద్రయ్య, కార్యదర్శి కుమ్మం శ్రీనివాస్, హెల్పర్ కొక్కిస శివసాయి,పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## భాష పండితుల రెండు దశాబ్దాల కోరిక నెరవేరిన కళ

**– రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 14): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషా పండితులు, పీఈటీల పదోన్నతులకు పూర్తి స్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భాషా పండితుల 20 ఏళ్ల కల సహకారానికి సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ సుప్రీంకోర్టులో ఎస్జీటీలు వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు పండితులు పీఈటీలకు అనుకూలంగా ఇచ్చిన డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఎస్జీటీల పిటిషన్ను డిస్మిస్ చేసిందని విజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సుప్రీంకోర్టులో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయకుమార్ శ్రీనివాసులు పాల్గొని సుప్రీంకోర్టు తీర్పు పట్ల తమ హర్షం వ్యక్తం చేశారు. నేటి సుప్రీంకోర్టు తీర్పుతో భాషా పండితుల రెండు దశాబ్దాల కల నెరవేరిన రోజు అని ఆయన చెప్పారు. భాషాపండితుల పోస్టుల అప్గ్రేడేషన్ కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన సర్వీసురూల్స్ జి.ఓలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దుచేస్తూ భాషాపండితులకు అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పును వెలువరించడం. జరిగింది. ఈ కేసుపై ఎస్.జిటీలు సుప్రీంకోర్టు వేరేషన్ బెంచ్లో కేసు దాఖలు చేయగా ఈ రోజు సుప్రీంకోర్టు కేసును డిస్మిస్ చేసి భాషాపండితులకు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్ధించింది. భాషాపండితుల పక్షాన సీనియర్ కౌన్సిల్ శ్రీ సురేందర్ రావు, మాదిరాజు శ్రీనివాసరావు వాదించడం తమ వాదనను వినిపించారన్నారు. దశాబ్దాలుగాభాషాపండితులకు రావలసిన న్యాయమైన పదోన్నతులను కూడా రాకుండా అడ్డుకుంటూ వారికి కేటాయించాల్సిన పోస్టులను కూడా కేటాయించనీయకుండా పదోన్నతుల్లో వెనక్కి నెట్టడం దశాబ్దాలుగా జరుగుతున్నది. దీనిపై ఆర్ యుపిపిటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సి. జగదేశ్ గత ప్రభుత్వానికి విన్నవించి సర్వీసు రూల్స్ను మార్పించి నూతన జి ఓలు 2,3, 9,10 జి. ఓలను సాధించుకున్నారు. ఆ తరువాత ఎస్. జిటి ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా సింగిటి బెంచ్ ఉమ్మడిగా పోస్టులను పంచుకోవాలని తీర్పునివ్వగా దాని ప్రకారం మొత్తంగా తెలుగు, హిందీ, ఉర్దూ పోస్టులలో సింహభాగం ఎస్బీటిలోకే చెందుతూ పండితుల నోళ్ళలో మట్టికొట్టనున్న విషయాన్ని గ్రహించి వ్యయప్రయాసలకోర్చి సర్వీసు రూల్సై విశేష అవగాహన గల, న్యాయ కోవిదులు, సీనియర్ కౌన్సిల్ మెంబర్ శ్రీ సురేందర్ రావుని సంప్రదించి వారి సహకారంతో ఆర్యసిసిడిఎస్ న్యాయసలహాదారు. మాదిరాజు శ్రీనివాసరావు నేతృత్వంలో కోర్టులో కేసులను డబ్ల్యూ ఏ /1004/2023, డబ్ల్యూ ఏ 1017/2023 ఫైల్ చేయించడం జరిగిందని.
సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును దిద్దుచేస్తూ డివిజన్ బెంచ్ ఆ రోజు భాషాపండితులకొరకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన జి.ఓలు చెల్లుబాటు అవుతాయని ఫ్రేడేషన్ పోస్టులతో పాటు ప్రమోషన్ పోస్టులలో కేవలం భాషాపండితులనే పరిగణించాలని, భాషేతర పోస్టులను ఎస్.జి.టిలతో నిలపాలని పండితపోస్టులలో ఎస్సీలకు అవకాశం ఇవ్వాల్సిన అవసరమే లేదని చారిత్రాత్మక తీర్పును వెలువరించిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ షెడ్యూలనే పండితుల అన్ఇనేషన్ పూర్తి వేయాలని అధికారులను ఆదేశించింది. ఈరోజు ఢిల్లీ సుప్రీంకోర్టు లో నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్తు అధ్యక్ష కార్యదర్శి విజయ్ కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ బాధితులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి జూన్ 14: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి ఎంపీ నేటి స్థానిక జిల్లా మంత్రి భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీ లు త్రిబుల్ ఆర్ బాధితులకు మేము అధికారంలోకి వస్తే అలైన్మెంట్ ను మారుస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ముందు చేసిన అలైన్మెంట్ను మార్చి చిన్న, సన్నకారు రైతులకు చెందిన భూములను కోల్పోయే విధంగా రోడ్డు నిర్మాణం కోసం మార్పులు, చేర్పులు చేసిందన్నారు. దీనిపై భూ నిర్వాసితులతో పాటు రైతు సంఘాలు సంస్థలు అనేక రాజకీయ పార్టీలు ఆందోళన నిర్వహించాయన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేటి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మమ్మల్ని ఎమ్మెల్యే ఎంపీలుగా గెలిపిస్తే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని చెప్పి, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారా? లేదో దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వర్కట్ పల్లి, గోకారం, పహిల్వాన్ పురం, పొద్దుటూర్, రెడ్లరేపాక ఐదు గ్రామాల్లో ఈ రోడ్డు రావడంతో అనేకమంది చిన్న సన్నకారు రైతులు తమ భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. మరొకపక్క చౌటుప్పల్ ఆర్డీవో జంక్షన్ల కోసం 103 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని దీనికి ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని ప్రకటించారన్నారు. రైతులు భూములు ఇవ్వమని తెగేసి చెబుతున్న మళ్లీ రైతులతో ఆర్డీవోల పరిధిలో అభిప్రాయ సేకరణ చేయాలని పాస్ పుస్తకాలు మిగతా డాక్యుమెంట్లు తీసుకురావాలని అధికారులు ఆదేశించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వెంటనే స్పందించాలని అలైన్మెంట్ను మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 14): అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ అవిశ్వాస తీర్మానంపై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మన్ననూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన గువ్వల బాలరాజ్ ఖబర్దార్ అని హెచ్చరించారు ఆయన తీరు,పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు ఉందని డాక్టర్ వంశీకృష్ణ పేరులో డాక్టర్ ఉందని నీకు డాక్టర్ అనే పేరు కావాలని డాక్టరేట్ చేసి నువ్వు డాక్టర్ అని తోక తగిలించుకున్నావని ఎదవ చేశారు. కానీ నువ్వు ఎమ్మెల్యే గ గేలవక ముందు నుంచే డాక్టర్ వంశీకృష్ణ వైద్య పరంగా పేద ప్రజలను ఆదుకుంటూ వస్తున్నారని, పేద ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజల మధ్యలో ఉంటున్నారని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గానీ అధికారంలోకి వచ్చినప్పుడు గానీ డాక్టర్ వంశీకృష్ణ పేద ప్రజల కోసమే తాను పని చేస్తున్నాడని అన్నారు అచ్చంపేట నియోజకవర్గం లో విద్యా మరియు వైద్యం కోసం ఆయన చాలా కష్టపడుతున్నారని అలాంటి మంచి పనులు చేస్తున్నప్పుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వంశి కృష్ణ మీద అనుచిత వ్యాఖ్యలు అసత్య వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు ఇక్కడ ప్రజలు నీకు బుద్ధి చెప్పి నిన్ను ఓడ గొట్టి ఇంటికి పంపారు అయినా సిగ్గు రాకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావని, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా నువ్వు ఉండి మీ బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా గెలిపించు కోలేకపోయావు 80,000 మెజార్టీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గారు గెలవడం జరిగింది, మీ టిఆర్ఎస్ ఓటమికి నిన్ను మీ అధిష్టానం దగ్గర రానివ్వడం లేదు అనుకుంటా అందుకే నీకు ఏం చేయాలో తెలవక మతిస్మితం లేని వ్యక్తిలా ప్రవర్తిస్తున్నావని, ఒక మూడు రోజుల ముందు నువ్వు అచ్చంపేటకి వచ్చి ఉంటే సర్జికల్ క్యాంపులో భాగంగా మా వంశీకృష్ణ సార్ గారు నీ మానసిక పరిస్థితి పైన సైకాలజిస్ట్ కి చూపించేవారు ఇప్పటికైనా నీ అసత్య ప్రచారాలు ఆపోకోవాలి లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కో ఆప్షన్ సభ్యులు రైమ్, నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్, పేరుమల వెంకటేశ్వర్లు, మేరాజ్, పేరుమల భాలస్వామి, జూలూరు సత్యనారాయణ, మంతటి పాండు, లోకనదం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కుని అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి: జూన్ 14: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెం కి చెందిన సింగిరెడ్డి బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఎల్ఓసి కి అప్లై చేయడం జరిగింది. దీనితో తన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయల చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం రోజున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు, కొంతం వెంకట్ రెడ్డి, కొంతం తిరుమల్ రెడ్డి, కొంతం నర్సిరెడ్డి, చిలుగూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు 42 98



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి ఫిర్యాదుల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 4298 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తహశీల్దార్లు తమ లాగిన్ లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. పరిశీలన పూర్తి అయిన వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేసి ఫిజికల్ ఫారం లు ఆర్డీఓ కు పంపించాలని సూచించారు. రోజుకు మండలం నుండి కనీసం 10 దరఖాస్తులు పరిష్కారం చేసి ఆర్డీఓ లాగిన్ కు పంపించాలన్నారు. ముఖ్యమంత్రి గ్రీవెన్స్ లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు ఆర్డీవో లాగిన్ నుండి రోజుకు 100 దరఖాస్తులు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన సదస్సు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి: జూన్ 14: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గల వెల్వర్తి గ్రామంలో శుక్రవారం నాడు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు రైతులందరూ తమ పంట పొలాల్లో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించి సేంద్రియ రసాయనిక ఎరువులు సూక్ష్మ పోషకాలు సమపాళ్ళల్లో వాడినట్లయితే నేల ఆరోగ్యం మెరుగుపడి అధిక దిగుబడులు పొందవచ్చని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మన గ్రోమోర్ సెంటర్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్నారు. పంటలలో వచ్చే పురుగుల, తెగుళ్ళ నివారణ కోసం ముందస్తుగానే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే పెట్టుబడి వ్యయాలు తగ్గి అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు.
అలాగే వరినారు మడులలో యాజమాన్య పద్ధతులు వివరిస్తూ మోగి పురుగు నివారణ కోసం, వరి నాటు వేయడానికి ఒక వారం ముందుగానే నారుమడిలో 3 శాతం కార్బోఫురాన్ గుళికలు సూచించిన మోతాదులో వాడినట్లయితే ముందస్తుగానే మోగి పురుగును నివారించవచ్చని సూచించారు. అలాగే వానాకాలం పంట ఆసన్నమైనది కాబట్టి విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు పాటించి, గుర్తింపు పొందినవి మాత్రమే ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ ఏరియా ఆపరేషన్స్ మేనేజర్ సురేష్, మార్కెటింగ్ మేనేజర్ జానయ్య, మన గ్రోమోర్ వలిగొండ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ రాజు, అనిల్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, రైతులు అంజయ్య, సాలయ్య, పాపయ్య, బాలకృష్ణ, ఉపేందర్, సురేష్, రాములు, కిరణ్, దయాకర్, నరసింహ, స్వామి, జోజప్ప, బాలస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన సురభి నవీన్ కుమార్





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,14 : నరేంద్రమోడీ నూతన క్యాబినెట్ లో హోమ్ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, బొగ్గు గనులు, ఖనిజ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డిలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ శుక్రవారం ఢిల్లీలోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పశువులు, చేపల పెంపకం చేపట్టే విధంగా ఐకెపి అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14: రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పాడి పశువులు, చేపల పెంపకం చేపట్టే విధంగా ఐకెపి అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో చేపలు, పాడి పశువుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పంపాండ్ నిర్మించుకొని తక్కువ పెట్టుబడి తో చేపలు పెంపకం చేపట్టి అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ డిఆర్డిఓ చందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## ఈద్గ- కబ్రస్థాన్ సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా జూన్ 14: కామారెడ్డి పట్టణంలో కోర్ట్ రోడ్ లోని గల ఉన్నా ఈద్గ- కబ్రస్థాన్ సందర్శించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ సోమవారం బక్రీద్ పండుగ ఉన్నందున పూర్తిస్థాయిలో నీటి సమస్య మరియు టెంట్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలోని. వైస్ చైర్ పర్సన్ ఉర్దూండ వనిత రవి, మున్సిపల్ ముస్లిం కమిటీ మెంబర్స్, మజీద్ సదర్ ఫారూఖ్, మరియు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, చాట్ల రాజేశ్వర్, పాత శివ కృష్ణమూర్తి, అన్వర్ హైమద్, పంపరి శ్రీనివాస్, మహమ్మద్ ఇషాక్ షేరు, మమత సాయిబాబా, హాఫీస్ మిర్జా బాగ్, ఎండి సలీం, చాట్ల వంశీకృష్ణ,ఎండి లడ్డు, ఎండి యామిన్, మరియు లక్ష్మీనారాయణ, జమీర్, ఇమ్రాన్, మున్సిపల్ అధికారులు, భవాని, రవీందర్, పాల్గొన్నారు.

## నేడు విశాఖకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్



రక్షణమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన రాజ్‌నాథ్‌సింగ్ ఈరోజు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. నగరంలోని తూర్పు నౌకాదళం ముఖ్య కార్యాలయానికి ఆయన రానున్నారు. ప్రత్యేక విమానంలో ఉదయం 10 గంటలకు దిల్లీలో బయలుదేరిన ఆయన మధ్యాహ్నం 12.20 గంటలకు విశాఖపట్నంలోని నేవల్ ఎయిర్ స్టేషన్ 'ఐఎన్ఎస్ డేగా'కు చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.50 గంటలకు విశాఖ తీరంలో ఉన్న ఐఎన్ఎస్ జలాశ్వ నౌకపై దిగనున్నారు.

# పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు

**– సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14: ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ద్వారా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై శుక్రవారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు మార్చ్ ఒకటి నుంచి మార్చి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తహసిల్దార్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో అదనపు కలెక్టర్ స్థాయిలో కలెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్ , పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన తర్వాత పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బంది కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జి.ఎల్.ఎం, టి.ఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి మండలంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల ప్రకారం వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు చంద్రమోహన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ అర్.డి.ఓలు రంగనాథరావు, ప్రభాకర్, రమేష్ రాథోడ్, అన్ని మండలాల తాసిల్దార్లు , రెవెన్యూ సూపరింటెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**– తెలంగాణ ఉద్యమ నేత గంజి రాజేందర్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 14): గత పది సంవత్సరాలలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గువ్వల బాలరాజు నువ్వు చేయని ఆకృతాలే లేవని అధికారాన్ని పదవిని అడ్డం పెట్టుకొని అచ్చంపేట నియోజకవర్గంలోని పూర్తిగా ధ్వంసం చేశావని ఓటమిని జీర్ణించుకోలేకనే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎమ్మెల్యే డా వంశీకృష్ణ పైన, కాంగ్రెస్ నాయకుల పైన, రాష్ట్ర ప్రభుత్వం పైన, అపవాది మోపుతున్నాడని ఇంకోసారీ నోరు పారేసుకుంటే అచ్చంపేట లో అడుగుపెట్టడం కష్టమవుతుందని హెచ్చరించారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలంగాణ ఉద్యమ నేత గంజి రాజేందర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకున్నారు ఎంత డబ్బు ఇచ్చారు అని ప్రశ్నించారు. అందరికీ ఒకే న్యాయం కదా మరి కాంగ్రెస్ పార్టీ అంటే డాక్టర్ వంశీకృష్ణ అంటే ఏమిటో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని నిరంతరం ప్రజా సేవ చేస్తూ ఎంతో మంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజల మెప్పు పొందుతున్నాడని అన్నారు.గువ్వల బాలరాజు యొక్క అసమర్థత చేతకానితనం వల్ల నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని,త్వరలో గువ్వల బాలరాజు బాధితుల సంఘం ఆయన ఇండ్ల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అచ్చంపేటలో ఒక నియంత ను ప్రజలు పొలిమేర వరకు తరిమికొట్టారని, నియోజకవర్గ ప్రజలు ప్రశాంతమైన జీవనం గడుపుతున్నారని హితవు పలికారు.నీ రాజకీయ ఉనికి కోసం ఇద్దరు ముగ్గురు కార్యకర్తలను వెంట వేసుకొని వచ్చి ఏదో చేయాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మన్నాలను పొంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణుని విమర్శిస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పింఛన్ పెంపు ఏమయే

**– నిరాటంకంగా ఇచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వం**

**– 100 రోజుల్లోనే ఇస్తామని 6నెలలైనా ఊసెత్తని కాంగ్రెస్**



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 14: కౌటాల : 'రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తం' అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు. 44 లక్షల మందికిపైగా లబ్ధిదారులు దివ్యాంగులు దాదాపు 5 లక్షల మంది 'రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తం' అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు. వంద రోజుల్లోనే హామీని అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఊసెత్తడం లేదు. ఎప్పుడెప్పుడు పెరిగిన పింఛను అందుకుందామా? అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తుంటే పాత పద్ధతిలోనే పైసలు వేసి 'చెయ్యి'చ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.2 వేల పింఛన్‌ను రూ.4వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ప్రకటించింది. రూ.4వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని చెప్పింది. ఈ హామీలను 100 రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి ఇప్పటికి 180 రోజులైంది. రాష్ట్రంలో అన్నిరకాల పింఛన్ల లబ్ధిదారు లు మొత్తం 44లక్షల మంది ఉన్నారు. వీరంతా పెరిగిన పింఛన్ ఎప్పుడు అందుతుందా? అని ఎదురు చూస్తున్నారు. వీరిలో దాదాపు గా ఐదు లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. మిగతావారిలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గౌడ, హెచ్ఐవీ, బోధకాలు బాధితులు, డయాలసిస్ రోగులు ఉన్నారు. నిరాటంకంగా ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం

సమాజంలో నిస్సహాయులుగా ఉన్న వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొదట పింఛన్‌ను రూ.వెయ్యికి పెంచి అందించింది. రెండో టర్మ్‌లో 2,000కు పెంచింది. 2014 నవంబర్‌లో ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రారంభించి కరోనా లాంటి కష్టకాలంలోనూ నిరాటంకంగా అందించింది. ప్రారంభంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవీ బాధితులు, చేనేత కార్మికులు,కల్లుగీత కార్మికులకు పింఛన్లు అందజేసింది. 2015 మార్చి బీడీ కార్మికులకు, 2017 ఏప్రిల్ నుంచి ఒంటరి మహిళలకు, 2018 ఏప్రిల్‌ని ఫైలేరియా బాధితులకు, 2022 ఆగస్టు నుంచి డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను వర్తింపజేసింది. త్వరలోనే పింఛన్ల చెల్లింపునకు సిద్ధమవున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పాత విధానంలోనే వెళ్లేందుకు యోచిస్తున్నట్టు సమాచారం. 44లక్షల మంది లబ్ధిదారులకు పింఛను ఇవ్వాలంటే నెలకు సగటున వెయ్యి కోట్ల చొప్పున ఖర్చవుతుందని, ఇప్పుడా మొత్తాన్ని రెట్టింపు చేయడం వల్ల మరో వెయ్యి కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. కొత్తగా అసరా పింఛను కోసం ప్రజాపాలనలో చేసిన దరఖాస్తులన్నీ అటకెక్కినట్టు తెలుస్తున్నది. ఉన్న పింఛన్లను పెంచి ఇవ్వడంపైనే దృష్టిపెట్టని ప్రభుత్వం, కొత్తవి ఎలా ఇస్తుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొసన్కార్ అనిల్, కౌటాల వికలాంగుల జిల్లా అధ్యక్షుడు చదువుకున్న వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. 2016 వికలాంగుల చట్టం అమలు పరచడం లేదు. రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలలో ఉపాధి కల్పించడం లేదు. సదరం శిబిరాలు సరిగ్గా నిర్వహించడం లేదు.పుట్టుకతో వికలాంగులు ఉన్న వారికి సదరం సర్టిఫికెట్ మంజూరు చెయ్యకుండా జిల్లా అధికారులు వ్యవహారిస్తున్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం

**ముఖ్య అతిథి గా సమావేశానికి హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సంధర్భంగా వ్యవసాయం,విద్య రంగాలపై అజెండా నిర్వహించి సుధీర్ఘ చర్చ నిర్వహించడం జరిగింది,అధికారులకు వ్యవసాయ పనులు,విద్య రంగం స్కూల్స్ ప్రారంభం సమయం కాబట్టి రైతులకు,విద్యార్థులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా అదికారులు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఈఓ వినోద్, డిప్యూటీ సిఈఓ నాగలక్ష్మి, స్థానిక సంస్థల కలెక్టర్ సత్య ప్రసాద్ జడ్పీటీసీ లు. , ఎంపిపి లు,జిల్లా స్థాయి వివిధ హోదాల్లో ఉన్న వివిధ శాఖల అదికారులు హాజరైనారు.

## ముఫ్తీ ఇంట వలీమాకు హాజరైన ఎంపీ రఘురాం రెడ్డి




ముస్లిం మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాస్మీ కుమారుడి వివాహం సందర్భంగా నగరంలోని ఈఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వలీమా వేడుకకు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వరుడు మహమ్మద్ జమాలుద్దీన్ ఉసామాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, షేక్ మియా భాయ్, జహీర్ అలీ, ఇలియాజ్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యకుడికి అవార్డు ప్రధానం



ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు శుక్రవారం అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లోని రాజ్ భవన్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు అవార్డుల ప్రధానం ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాల ద్వారా 900 యూనిట్లకు పైగా రక్తదాతల ద్వారా రక్తం సేకరించి రెడ్ క్రాస్ సంస్థకు అందజేశారు. అందుకు గాను బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డికి రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డిఎండి తాహేర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రజ్ఞ హై స్కూల్, ఆమన్ గల్, ఫాతిమా హై స్కూల్, కొత్తూరు నందు 3, 5 ,8 వ తరగతుల్లో గిరిజన బాలురు, బాలికల ఎంపిక కోసం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్కీ డ్రా లో విజేతగా నిలిచిన చిన్నారులను అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మూడవ తరగతిలో 45 సీట్లు ఉండగా 39 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఐదవ తరగతిలో 22 సీట్లకు గాను 58 మంది విద్యార్థులు, 8వ తరగతిలో 22 సీట్లకు గాను 40 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. మొత్తం 89 సీట్లకు గాను 137 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 44 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపట్టారు. 137 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖస్తు చేసుకోగా 83 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## కొంబుచా టీ తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసా..?



మనకు తాగేందుకు అందుబాటులో ఉన్న అనేక రకాల టీలలో కొంబుచా టీ కూడా ఒకటి. ఇది రష్యాలో మొదటి సారిగా తయారు చేయబడిందని చెబుతారు. కానీ దానికి సరైన ఆధారాలు లేవు. కొన్ని వందల ఏళ్ల నాటి నుంచే ఈ టీని అనేక దేశాల్లోని పలు వర్గాలకు చెందిన ప్రజలు సేవిస్తున్నారు. అయితే ఇప్పుడిప్పుడే పలు ఇతర దేశాలకూ ఈ టీ రుచి తెలిసింది. అందుకే ఈ టీని తాగేందుకు ఇప్పుడు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. అయితే కొంబుచా టీని నిత్యం తాగడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. 1. కొంబుచా టీలో పాలు, పాల సంబంధ పదార్థాలలో ఉండే పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ టీలో ఉండే ప్రొ బయోటిక్స్ మన జీర్ణాశయం, పేగుల్లో ఉండే మంచి బాక్టీరియా సంఖ్యను పెంచుతాయి. దీంతో జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి.

2. గ్రీన్ టీ లాగే కొంబుచా టీలోనూ యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడుతాయి.

3. కొంబుచా టీని నిత్యం తాగడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం బాగా తగ్గుతుందని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. ఈ టీని నిత్యం సేవిస్తే రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో అధిక బరువు కూడా తగ్గుతారు.

4. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు నిత్యం కొంబుచా టీని తాగితే మంచిది. వారి రక్తంలో ఉండే షుగర్ స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. 5. క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలు కొంబుచా టీలో ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది.

# కొవ్వుని కరిగించే ఆహారం



వ్యాయామంతోపాటు.. పదార్థాల ఎంపికలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. అప్పుడే శరీరంలో పేరుకొన్న అధిక కొవ్వు తగ్గుతుంది. ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. చూడచక్కని రూపం మన సొంతమవుతుంది. అవేంటో చూడండి మరి. క్యారెట్:క్యారెట్ శరీరంలోని చెడుకొవ్వు నిల్వలను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. కొలెస్ట్రాల్ శాతమూ అదుపులో ఉంటుంది. పీచుపదార్థాన్ని అందించే ఈ కాయగూరను వారంలో ఎక్కువసార్లు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు నేరుగా తినే ప్రయత్నం చేయండి.గుడ్లు: శరీరానికి అవసరమైన పోషకాలే కాదు.. ఇందులోని విటమిన్ 'బి12' కొవ్వు కారకాలతో పోరాడుతుంది. ఫలితంగా కొవ్వుకరిగిస్తుంది. పసుపు: వంటకాల్లో నిత్యం వేసే చిటికెడు పసుపుతో కలిగే మేలు అంతాఇంతా కాదు. యాంటీబాక్టీరియల్ సుగుణాలున్న పసుపుతో శరీరంలో నిల్వ ఉన్న వ్యర్థ కొవ్వు కరుగుతుంది. అదనంగా కొన్ని రకాల క్యాన్సర్ల తీవ్రతను తగ్గించే గుణం పసుపు సొంతం. కాలేయంలో చేరిన వ్యర్థ పదార్థాలను వెలుపలికి నెట్టివేస్తుంది. నాళాల్లో రక్తప్రసరణ వేగవంతం అయ్యేందుకు తోడ్పడుతుంది. దాంతో గుండె ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది.కరివేపాకు:కొవ్వు శాతాన్ని తగ్గించడమే కాదు.. అదనంగా పేరుకోకుండా చేసే శక్తి కరివేపాకు రెమ్మల సొంతం. శరీరంలోని వ్యర్థాలనూ బయటకు పంపివేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌నూ కరిగిస్తుంది. అందుకే ఊబకాయంతో బాధపడేవారు ప్రతిరోజూ కరివేపాకును ఏదో ఒక రూపంలో తప్పనిసరిగా తీసుకోవాలంటూ సూచిస్తున్నారు నిపుణులు. ఆవనూనె: ఇతర నూనెలతో పోల్చుకుంటే ఆవనూనెలో శాచురేటెడ్ ఫ్యాట్ చాలా తక్కువ. దాంతో శరీరంలో అధిక కొవ్వు చేరదు. అంతేకాదు ఈ నూనెలో ఫ్యాటీ ఆమ్లాలు, ఓలిక్, లినోలిక్ ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఈ నూనెలోని యాంటీఆక్సిడెంట్లు హృద్రోగాలను దూరం చేస్తాయి. అందుకే ఆవనూనెను తరచూ తీసుకోవాలి.క్యాబేజీ: ఉడికించిన క్యాబేజీలో కొవ్వుశాతం చాలా తక్కువగా ఉంటుంది. తరచూ క్యాబేజీ తినడం వల్ల శరీరంలో ఫ్రీరాడికల్స్ చేరవు. కొన్నిరకాల క్యాన్సర్ల ప్రమాదమూ తగ్గుతుంది. కండరాల దృఢత్వమూ సొంతమవుతుంది. రక్తాన్ని శుద్ధిచేయడం.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచడం.. ఇలా శరీరానికి ఎన్నో విధాల మేలుచేస్తుంది క్యాబేజీ.మొలకెత్తిన పెసలు: వీటిలో ఎ, బి, సి, ఇ విటమిన్లు, ఖనిజ లవణాలు, కాల్షియం, ఇనుము, పొటాషియం.. మాంసకృత్తులు, పీచు.. వంటివెన్నో పోషకాలు లభిస్తాయి. కొవ్వును కరిగించడంతోపాటు.. శరీర బరువును అదుపులో ఉంచుతాయి మొలకెత్తిన పెసలు. అలాగే చాలా త్వరగా జీర్ణమవుతాయి కూడా. పైగా వీటిలో కొవ్వుశాతం చాలా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ శాతమూ అదుపులో ఉంటుంది. అందుకే వీటిని రోజూ తీసుకోవాలి.తేనె: పంచదారతో పోలిస్తే.. తేనెలో కెలోరీలు అధికంగా ఉన్నా.. వేడినీటితో కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకొన్న కొవ్వు కరుగుతుంది. క్రమంగా బరువూ తగ్గుతాం. అలాగే తేనె, నిమ్మరసం, దాల్చినచెక్క.. కలిపి తీసుకోవడం వల్ల శరీర బరువులో ఎంతో తేడా ఉంటుంది. ఊబకాయం ఉన్నవారు వంటకాల్లో బెల్లం, పంచదారకు బదులు తేనెను వాడితే మంచిది. ఏం చేయాలంటే.. గ్లాసుడు గోరువెచ్చటి నీటిలో చెంచా తేనె, కలిపి పరగడుపున తీసుకుంటే ఎంతో మార్పు ఉంటుంది. గ్రీన్‌టీ: అధికబరువు తగ్గేందుకు ఆహారాన్ని జాగ్రత్తగా ఎంచుకునేవారు.. గ్రీన్‌టీ తప్పనిసరిగా తాగాలి.. ఇందులో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. శరీరంలో అధిక కలోరీలను తగ్గించడమే కాదు.. దృఢమైన ఆరోగ్యాన్నీ అందిస్తుంది గ్రీన్‌టీ.



## పాల బొబ్బట్లు

కావల్సినవి: మైదా – కప్పు, నెయ్యి – టేబుల్‌స్పూను, ఉప్పు – చిటికెడు, నీళ్లు – పిండి కలిపేందుకు, బియ్యప్పిండి – పావుకప్పు, నూనె – వేయించేందుకు సరిపడా.

పాయసం కోసం కావల్సినవి: తాజా కొబ్బరి తురుము – కప్పు, గసగసాలు – రెండు టేబుల్‌స్పూన్లు, జీడిపప్పు – ఎనిమిది, పాలు – ఒకటిన్నర కప్పు, నీళ్లు – అరకప్పు, బెల్లం తురుము – ఒకటింబావు కప్పు, యాలకులపొడి – అరచెంచా.

తయారీ: ఓ గిన్నెలో మైదా, ఉప్పు తీసుకోవాలి. దానిలో సరిపడా నీళ్లు పోసుకుంటూ పూరీ పిండిలా కలపాలి. తరవాత నెయ్యి వేసి మరోసారి కలిపి ఇరవై నిమిషాలు నాననివ్వాలి. ఆ తరవాత కొద్దిగా పిండి తీసుకుని బియ్యప్పిండి అద్దుకుంటూ పల్చని పూరీలా చేసుకుని మధ్యకు మడవాలి. ఇలాగే మిగిలిన పిండినీ చేసుకోవాలి. ఒక్కోదాన్ని కాగుతోన్న నూనెలో వేసి వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు పాయసం తయారు చేసుకోవాలి. ఓ గిన్నెలో నీళ్లు తీసుకుని పొయ్యిమీద పెట్టి బెల్లం తురుము వేయాలి. అది కరిగేలోగా కొబ్బరి తురుమూ, గసగసాలూ, జీడిపప్పూ, యాలకులపొడి మిక్సీలో తీసుకుని మెత్తని ముద్దలా చేసుకోవాలి. బెల్లం కరిగాక ఆ పాకాన్ని ఒకసారి వడకట్టి.. మళ్లీ పొయ్యిమీద పెట్టాలి. అందులో ముందుగా చేసుకున్న కొబ్బరి మిశ్రమాన్ని వేసి కలపాలి. నిమిషం అయ్యాక కాచి చల్లార్చిన పాలు కూడా పోసి బాగా కలిపి చిక్కగా అవుతున్నప్పుడు దింపేయాలి. ఇప్పుడు పూరీలను పళ్లెంలో రెండుమూడు చొప్పున సర్ది..వాటిపై ఈ పాయసాన్ని కొద్దిగా వేయాలి.

## నీళ్లు తాగండి... స్లిమ్‌గా ఉండండి

నీళ్లు తరచూ తాగడం వల్ల మన ఆరోగ్యం బాగుం డటమే కాదు...నాజూగ్గానూ ఉండవచ్చునని నిపుణులు చెబుతున్నారు. అధిక బరువుతో ఉన్నవాళ్లు... లావు తగ్గేందుకు నిత్యం వ్యాయామాలు చేస్తుంటారు. డైట్ పాటిస్తుంటారు. కానీ వీటితో పాటు నీళ్లు కూడా తాగితే మంచిది. శరీర బరువూ తగ్గుతుంది. రోజులో మనం ఎన్ని నీళ్లు తాగుతున్నామన్న దానిపై మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. నీళ్లు ఎక్కువగా తాగితే మన శరీరం బాగా పనిచేస్తుంది. జీవక్రియ బాగా జరుగుతుంది. అలాకాకుండా తక్కువ నీళ్లు తాగితే శరీరంలో రసాయన క్రియలు కూడా సరిగా జరగవు. ఇదంతా ఒక ఎత్తయితే, ఎక్కువ నీళ్లు తాగడం వల్ల శరీర బరువు కూడా తగ్గుతుంది. బాగా ఆకలివేసినపుడు కాలరీలు బాగా ఉన్న ఫుడ్‌ని ఎక్కువగా తినేస్తాం. ఇలాంటి సమయాల్లో ముందుగా ఒక గ్లాసుడు మంచినీళ్లు తాగామనుకోండి ఎక్కువ ఆహారం కడుపులోకి పోదు. అందుకే ఏదైనా తినే ముందు నీళ్లు బాగా తాగితే ఆహారం ఎక్కువగా తీసుకోం. అందుకే నీళ్లు తాగడం ద్వారా తినే ఆహారాన్ని తగ్గించుకోవచ్చు. దీంతో ఎక్స్‌ట్రా కాలరీలు శరీరం లోపలికి వెళ్లవు.

అలాగే అన్నం తినే ముందు కూడా గ్లాసుడు మంచినీళ్లు తాగితే తక్కువ ఆహారం మాత్రమే తింటాం. శరీరం లావు కాదు. నీళ్లు ఎక్కువ తాగుతూ.... రోజులో నాలుగుసార్లు కొద్ది కొద్దిగా ఫుడ్ తినడం వల్ల శరీర బరువు పెరగకుండా అదుపులో ఉంటుంది. తిన్న ఆహారం సరిగా అరగకపోయినా కూడా బరువు పెరుగుతారు.



మంచినీళ్లు బాగా తాగితే తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. నీరు ఎక్కువ తాగడం వల్ల కిడ్నీలు కూడా బాగా పనిచేస్తాయి. జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడవు. మలబద్ధకంలాంటి సమస్యలు తలెత్తవు.లావు తగ్గడానికి నీళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని పలు అధ్యయనాల్లో కూడా తేలింది. బరువు తగ్గడానికి డైట్ పాటిస్తున్న వాళ్లు ఫ్లూయిడ్స్ విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. నీళ్లను బాగా తాగాలి. షుగర్, యాడిటివ్స్ లేని ఫ్రూట్ జ్యూసులను తీసుకోవాలి. ఫ్రూట్ జ్యూసుల్లో పోషకవిలువలు ఉన్నట్టే వెజిటబుల్ జ్యూసుల్లో కూడా ఉంటాయి కాబట్టి వెజిటబుల్ జ్యూసును కూడా నిత్యం తీసుకోవాలి. వీటిల్లో కాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. మీగడలేని పాలు లేదా తక్కువ ఫ్యాట్ ఉన్న పాలను తీసుకోవాలి. వీటిల్లో కాలరీలు తక్కువ ఉండి కాల్షియం ఎక్కువగా ఉంటుంది. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ రెండూ కూడా మంచివే. వీటిల్లో యాంటాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు ఉండవు. కార్బొనేటెడ్ డ్రింక్స్‌కు కూడా ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎందుకంటే వీటిల్లో కాలరీలు అధికంగా ఉంటాయి, పోషకవిలువలు మాత్రం ఉండవు. అలాగే ఎనర్జీ డ్రింకులకు కూడా దూరంగా ఉండాలి. వీటిల్లో కూడా కాలరీలు అధికంగా ఉంటాయి. ఆల్కహాల్ కూడా శరీరానికి మంచిది కాదు. ఇందులో కూడా కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందుకే శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు శరీర బరువును అదుపులో పెట్టడానికి రోజూ నీళ్లు బాగా తాగాలి.



## క్యారెట్ - కొబ్బరి పూర్ణాలు

కావలసినవి

మైదాపిండి: కప్పు, బియ్యప్పిండి: కప్పు, క్యారెట్ తురుము: కప్పు, నెయ్యి: 2 టీస్పూన్లు, పచ్చికొబ్బరితురుము: అరకప్పు, యాలకులపొడి: టీస్పూను, పంచదార: అరకప్పు, వంటసోడా: చిటికెడు, ఉప్పు: కొద్దిగా, నూనె: వేయించడానికి సరిపడా

తయారుచేసే విధానం

లి ఓ గిన్నెలో మైదాపిండి, బియ్యప్పిండి, వంటసోడా, ఉప్పు, నీళ్లు పోసి పలుచగా దోసెల పిండిలా కలపాలి.

లి పాన్‌లో నెయ్యి వేసి క్యారెట్ తురుము వేసి వేగనివ్వాలి. పచ్చికొబ్బరిని కూడా వేసి వేగాక అందులోనే పంచదార, యాలకులపొడి వేసి వేయించాలి. మిశ్రమం దగ్గరగా అయ్యాక దించి చల్లారనివ్వాలి. తరవాత చిన్న ఉండల్లా చేసి పక్కన ఉంచుకుని మైదాపిండి మిశ్రమంలో ముంచి పూర్ణాల్లా వేయించి తీయాలి.

## చింతచిగురు పొడి



కావల్సినవి: చింతచిగురు – కప్పు, పల్లీలు – ఒకటిన్నర టేబుల్‌స్పూను, ధనియాలు, సెనగపప్పు – రెండు చెంచాల చొప్పున, ఎండుమిర్చి – పది, వెల్లుల్లి రెబ్బలు – మూడు, నూనె – టేబుల్‌స్పూను, ఉప్పు – తగినంత.తయారీ: చింతచిగురును శుభ్రంగా కడిగి తడిపోయేదాకా ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో రెండు చెంచాల నూనె వేడిచేసి పల్లీలూ, ధనియాలూ, ఎండుమిర్చి, వెల్లుల్లిరెబ్బలూ, సెనగపప్పూ వేసుకోవాలి. అన్నీ వేగాక ఓ పళ్లెంలోకి తీసుకోవాలి. అదే బాణలిలో మిగిలిన నూనె వేడిచేసి చింతచిగురును వేయించుకుని తీసుకోవాలి. తాలింపును మిక్సీ జారులోకి తీసుకుని తగినంత ఉప్పు చేర్చి మెత్తని పొడిలా చేసుకోవాలి. తర్వాత వేయించిన చింతచిగురు కూడా వేసి పొడిలా చేసుకుంటే సరిపోతుంది. ఇది అన్నంలోకే కాదు, ఇడ్లీ దోశల్లోకి బాగుంటుంది.

# పురాల్లో నేటి నుంచి..ఓటర్ల గణన

### వచ్చే నెల 19 నాటికి తుది జాబితా - 10 రోజుల్లో ముగియనున్న పాలన గడువు - ప్రత్యేక అధికారుల చేతికి పాత మున్సిపాల్టీలు

మహబూబ్‌నగర్ , జూన్ 22 (తెలుగుపత్రిక ప్రతినిధి): ఉమ్మడి పాలమూరులోని పురపాలికల్లో శనివారం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల గణన ప్రారంభం కానుంది. గత డిసెంబరు నెలలోనే పాత, కొత్త పురపాలికల్లో కులాలవారీగా ఈ గణన పూర్తి చేశారు. వీటి ఆధారంగా రిజర్వేషన్లు ఉంటాయని భావిస్తున్న తరుణంలో పురపాలక శాఖ ఉన్నతాధికారులు మరోసారి కులాల గణన చేయాలని ఆదేశించారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పాత పురపాలికలైన మహబూబ్‌నగర్, నారాయణపేట, బాదేపల్లి, వనపర్తి, గద్వాల, అయిజ, నాగర్‌కర్నూలు, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్‌లలో కులాలవారీగా ఓటర్ల గణనకు పురపాలికల అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతోపాటు కొత్తగా ఏర్పాటైన భూత్పూరు, కోస్గి, మక్తల్, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత, అలంపూర్, వడ్డేపల్లి పురపాలికల్లో సైతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల గణన చేయనున్నారు. ఈ నెల 22 నుంచి జులై 4వ తేదీ వరకు పురపాలికల సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారు. జులై 5వ తేదీన వర్గాలవారీగా ఓటర్లను గుర్తిస్తారు. 6వ తేదీన ముసాయిదా ప్రకటన ఉంటుంది. 7 నుంచి 11వ తేదీ వరకు పుర ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తారు. 12 నుంచి 16వ తేదీ వరకు అభ్యంతరాల పరిశీలన, అప్పీళ్ల పరిష్కారానికి అవకాశం కల్పించారు. 17వ తేదీన జాబితాను సవరించి 18వ తేదీన పురపాలికల్లో ఓటర్ల తుది జాబితాను తయారు చేస్తారు. 19వ తేదీన ఆ జాబితాను ఉన్నతాధికారులకు సమర్పిస్తారు.

లి పురపాలికల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత డిసెంబరులో చేసిన కులాలవారీగా ఓటర్ల గణన అప్పటి శాసనసభ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా చేపట్టారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరిగింది. దీంతోపాటు కొన్ని పురపాలికల్లో ఓటర్ల గణన సక్రమంగా జరగలేదని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కులాలవారీగా ఓటర్ల గణనను చేపట్టాలని గురువారం జరిగిన పురపాలికల కమిషనర్ల సమావేశంలో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉమ్మడి పాలమూరులోని 19 పురపాలికల్లో శనివారం నుంచి ఓటర్ల గణన ప్రారంభం కానుంది.

ఆ పురపాలికల్లో ప్రత్యేక అధికారులు : ప్రస్తుతం ఉన్న పురపాలికల పాలకవర్గాలకు జులై 2వ తేదీ వరకు గడువు ఉంది. ఆ లోపు ఎన్నికలు జరిగే అవకాశాలు లేకపోవడంతో పురపాలికలను ప్రత్యేక అధికారుల పాలనలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 పాత పురపాలికలు ఉన్నాయి. అందులో బాదేపల్లి, కొల్లాపూర్ పురపాలికలకు పాలకవర్గాలు లేవు. మిగతా 8 పురపాలికలు జులై 3వ తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లనున్నాయి. వచ్చే నెల 19వ తేదీ నాటికి ఓటర్ల జాబితా ప్రక్రియ ముగిసినప్పటికీ వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియకు మరికొంత సమయం పట్టనుంది. ఉమ్మడి పాలమూరులోని కొత్త పురపాలికల్లో గత డిసెంబరులో వార్డుల పునర్విభజన చేపట్టారు. వార్డుల సంఖ్యపై ప్రజల నుంచి అభ్యంతరాలు వచ్చాయి. వీటిని ఆయా పురపాలికల ఇన్‌ఛార్జి కమిషనర్లు ఉన్నతాధికారులకు నివేదించారు. మరోవైపు.. పాత పురపాలికల్లో శివారు గ్రామాలు కలిశాయి. దీంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో మరోసారి పురపాలికల్లో వార్డుల విభజన చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అనంతరం రిజర్వేషన్ల ప్రక్రియ ఉంటుంది. దీనికితోడు ప్రభుత్వం వచ్చే నెలలో కొత్త పురపాలిక చట్టం తీసుకురానుంది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తికావడానికి మరికొంత సమయం పడుతుంది.

దీంతో పురపాలికలకు అసలు ఎన్నికలు ఉంటాయో.. లేదోనన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ జులై చివరివారం నాటికి పురపాలికలకు ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. జులై 19వ తేదీ నాటికి కులాలవారీగా ఓటర్ల గణన, కొత్త చట్టంపై ఓ స్పష్టత రానుంది. అనంతరం ప్రభుత్వ నిర్ణయం మేరకు మిగతా ప్రక్రియలు పూర్తి చేసి వెంటనే ఎన్నికలు నిర్వహిస్తారా?.. లేదా మరికొన్ని నెలలు వాయిదా వేస్తారా అన్న చర్చ రాజకీయ నేతల్లో జరుగుతోంది.

## దానిమ్మ గింజలతో..



కావల్సినవి: దానిమ్మరసం – పావుకప్పు, దానిమ్మ గింజలు – అరకప్పు, నానబెట్టిన సబ్జాగింజలు – రెండు పెద్ద చెంచాలు, గడ్డ పెరుగు – కప్పు, పిస్తా పలుకులు – కొన్ని.

తయారీ: దానిమ్మరసంలో సబ్జాగింజలూ, దానిమ్మగింజలు వేసుకుని కలపాలి. ఈ రసాన్ని రెండు మూడు గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. సబ్జాగింజలు నానాయనుకున్నాక ఇవతలకు తీయాలి. గ్లాసులో ముందుగా దానిమ్మ రసంతో సహా నానబెట్టిన సబ్జాగింజలు, దానిమ్మగింజలు కొద్దిగా వేయాలి. దానిపై పెరుగు వేయాలి. ఇలా మరోవరుస చేసుకుని పైన కొన్ని పిస్తా పలుకులు వేసుకుంటే చాలు. కావాలనుకుంటే చెర్రీపండ్లు అలంకరించుకోవచ్చు.

## ఎండలో 5 గంటలకు మించి ఉంటే సన్‌స్క్రీన్ లోషన్ వాడాల్సిందే..!

సూర్య కిరణాల ద్వారా భూమిపైకి ప్రసారమయ్యే అతినీలలోహిత, పరారుణ కిరణాలు మన శరీరానికి హాని కలిగిస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. వీటి వల్ల చర్మ సమస్యలు వస్తాయి. చర్మ క్యాన్సర్ కూడా వచ్చేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.

అయితే నిత్యం 5 గంటల కన్నా ఎక్కువ సమయం ఎండలో గడిపే వారు కచ్చితంగా సన్‌స్క్రీన్ లోషన్‌ను వాడాలని చర్మ వైద్య నిపుణులు సూచిస్తున్నారు. సన్‌స్క్రీన్ లోషన్లలో మనకు ఎస్‌పీఎఫ్ 15 నుంచి ఎస్‌పీఎఫ్ 50 ప్లస్ వరకు రక్షణనిచ్చే రకరకాల లోషన్లు మనకు అందుబాటులో ఉన్నాయి. అయితే ఎస్‌పీఎఫ్ ఎంత ఎక్కువ ఉంటే మన చర్మానికి అంత రక్షణ లభిస్తుంది. ఈ క్రమంలోనే ఎస్‌పీఎఫ్ 15 ఉన్న సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటే సూర్యకాంతితోపాటు 93 శాతం వరకు కిరణాల నుంచి రక్షణ లభిస్తుంది. అదే ఎస్‌పీఎఫ్ 30 అయితే 97 శాతం వరకు, ఎస్‌పీఎఫ్ 50 ఉన్న లోషన్ అయితే 98 శాతం వరకు, ఎస్‌పీఎఫ్ 50 ప్లస్ ఉన్న లోషన్ అయితే 100 శాతం మనకు అతినీలలోహిత, పరారుణ కిరణాల నుంచి రక్షణ అందిస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం 5 గంటల కన్నా ఎక్కువ సమయం పాటు ఎండలో ఉండేవారు ఎస్‌పీఎఫ్ 50 ప్లస్ ఉన్న లోషన్ వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.



# సినిమా

## క్రేజీ అలవాట్లు తెలిపిన మృణాల్



సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన.. మృణాల్ ఠాకూర్.. హాయ్ నాన్న సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయిపోయింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మృణాల్ తను విన్న, ట్రై చేసిన కొన్ని విచిత్రమైన ఫుడ్ కాంబినేషన్ల.. గురించి మాట్లాడుతూ.. ఆసక్తికరమైన కామెంట్లు చేసింది.టీవీ సీరియల్స్ తో తన కెరియర్ ను మొదలుపెట్టిన.. మృణాల్ ఠాకూర్ సీతారామం సినిమాతో.. తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. మొదటి సినిమాతోనే.. స్టార్ స్టేటస్ అందుకున్న మృణాల్ ఠాకూర్.. ఆ తర్వాత నాని సరసన హాయ్ నాన్న అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా సూపర్ హిట్ అవడంతో.. మృణాల్ ఠాకూర్ కి బోలెడు ఆఫర్లు వచ్చి పడ్డాయి. ది ఫ్యామిలీ స్టార్.. సినిమాతో మాత్రం ప్రేక్షకులను మెప్పించలేకపోయిన మృణాల్ ఠాకూర్.. ప్రస్తుతం వేరే సినిమాలతో.. బిజీగా ఉంది. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మృణాల్ తాను ట్రై చేసిన కొన్ని విచిత్రమైన ఫుడ్ కాంబినేషన్ల గురించి, తాను విన్న విచిత్రమైన ఆహారం గురించి.. కొన్ని ఆసక్తికరమైన కామెంట్లు చేసింది. ఫుడ్ కి సంబంధించిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మృణాల్ ఠాకూర్ తాను కొన్ని విచిత్రమైన ఫుడ్ కాంబినేషన్స్.. ప్రయత్నించిందని చెప్పింది. వేరే వాళ్ళు పిజ్జాతో అప్పం, పైనాపిల్ తో కెచప్ వంటి క్రేజీ ఫుడ్ తిన్నా.. కూడా తనకి పెద్దగా ప్రాబ్లం లేదని.. ఎందుకంటే తాను కూడా ఇలాంటి కొన్ని విచిత్రమైన ఫుడ్ కాంబినేషన్స్ ట్రై చేసిందని చెప్పింది.. మృణాల్.ఇంతకీ ఆమె తిన్న విచిత్రమైన ఫుడ్ కాంబినేషన్ ఏంటి అని ఇంటర్వ్యూ చేసే ఆమె అడగగా.. మృణాల్ ఠాకూర్ వెంటనే..అన్నంతో ఐస్ క్రీమ్ అని చెప్పుకొచ్చింది.

## లక్కీభాస్కర్ విడుదలపై డైలామా..



పాన్ ఇండియా స్థాయి ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'లక్కీ భాస్కర్' మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నుంచి తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. లక్కీ భాస్కర్ సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ఇదే రోజు రావాల్సి ఉండగా.. 2025కు వాయిదా పడ్డది. ఇక జూనియర్ ఎన్టీఆర్ దేవర కూడా ఇదే తేదీన వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లక్కీ భాస్కర్ విడుదలపై కొంత డైలమా ఏర్పడింది. సినిమా విడుదలపై క్లారిటీ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌లో కొత్త అప్‌డేట్‌తో జోష్ నింపారు మేకర్స్. జూన్ 17న లక్కీ భాస్కర్ ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అతడొక సాధారణ వ్యక్తి. సాధారణ భారతీయ మధ్యతరగతి వ్యక్తి.. నమ్మదగిన వ్యక్తి.. ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగి ఖాతాలో ఇంత డబ్బా.. అంటూ సాగే డైలాగ్స్ తో సాగుతున్న టీజర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మధ్యతరగతి బ్యాంక్ ఉద్యోగి ఖాతాలోకి అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో మీనాక్షి చౌదరి సుమతి పాత్రలో కనిపించనుంది. లక్కీ భాస్కర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ ప్రపంచం చాలా సస్పెన్స్ ఎలిమెంట్స్ తో ఉండబోతున్నట్టు టీజర్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తుండగా .. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

## యాక్షన్ ప్యాక్‌డ్‌గా 'హరోంహర' రిలీజ్ టీజర్



సుధీర్‌బాబు ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'హరోంహర' 'ది రివోల్ట్' అనేది ఉపశీర్షిక. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా శర్మ కథానాయికగా నటిస్తుంది. సుమంత్ జి.నాయుడు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రీసెంట్‌గా సెన్సార్ పనులు కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా రిలీజ్ టీజర్ ను వదిలింది. యాక్షన్ ప్యాక్‌డ్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం నెట్టింటా ఆకట్టుకుం టుంది. 1989 నాటి చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో జరిగిన కథాంశంతో వాస్తవ సంఘటనల ఆధారంగా రానుంది.. ఈ మూవీలో మాళవిక, సునీల్ రవి కాలే, కేజీఎఫ్ ఫేమ్ లక్కీ లక్ష్మణ్, అర్జున్ గోవిందా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇక ఈ సినిమాలో సుధీర్‌బాబు కుప్పం యాసలో అలరించనున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో రూపొందుతోన్న ఈ చిత్రానికి కెమెరా: అరవింద్ విశ్వనాథన్. సంగీతం చైతన్ భరద్వాజ్.

## మలయాళ మెగాస్టార్ సినిమాలో సమంత?



మలయాళ నటుడు మమ్ముట్టి ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. 72 ఏండ్ల వయసులో కూడా వరుస సినిమాలు చేస్తూ.. కుర్ర హీరోలకు కాంపీటిషన్‌గా నిలుస్తున్నాడు. ఈ ఏడాది మమ్ముట్టి నటించిన భ్రమయుగం, టర్బో చిత్రాలు సూపర్ హిట్‌ను అందుకున్నాయి. అయితే ఈ మెగాస్టార్ ప్రస్తుతం తమిళ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్‌తో ఓ చిత్రం చేయబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కబోతుంది. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే దీనికి సంబంధించి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ చిత్రం 2024 ఎండింగ్‌లో విడుదల కానున్నట్లు తెలుస్తుంది. ఇక గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో వచ్చిన ఏమాయ చేసావే సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది సమంత. ఆ తర్వాత అతని డైరెక్షన్‌లోనే ఎటో వెళ్లిపోయింది మనసు సినిమా చేసింది. ఇక ఈ సినిమా సామ్ ఒకే అంటే గౌతమ్ మీనన్‌తో హ్యాట్రిక్ చిత్రం కాబోతుంది. మరోవైపు సామ్ కొన్ని రోజులుగా సినిమాలకు దూరంగా విషయం తెలిసిందే. తన చివరి తెలుగు చిత్రం విజయ్ దేవరకొండతో నటించిన ఖుషి. మయోసైటిస్‌తో భాదపడుతున్న సామ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది.

## షాకింగ్ నిర్ణయం తీసుకున్న విజయ్ దేవరకొండ!



విజయ్ దేవరకొండ ఈ పేరుకి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. యూత్ లో మాస్ ఫాలోయింగ్ ఉంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో విజయ్ దేవరకొండ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.అలాంటి పేరును మార్చుకునే సాహసం చేయబోతున్నారట రౌడీ హీరో. తల్లిదండ్రుల మాట ప్రకారం విజయ్ దేవరకొండ ఈ నిర్ణయం తీసుకున్నారట. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. విజయ్ డెసిషన్ వెనకున్న కారణం ఏంటో .. ఈ వార్తల్లో నిజం ఎంత ఉంది అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయాడు విజయ్ దేవరకొండ. ఆ సినిమాలో తన బాడీ లాంగ్వేజ్, అగ్రెసివ్ నెస్ యూత్ ని బాగా ఎట్రాక్ట్ చేసింది. ఆ తర్వాత గీతగోవిందం, టాక్సీ వాలా చిత్రాలతో వరుసగా హ్యాట్రిక్ కొట్టాడు. దీంతో రౌడీ హీరోకి ఓ రేంజ్ లో ఫాలోయింగ్ పెరిగింది. అయితే కొన్నేళ్లుగా విజయ్ కి కాలం కలిసి రావడం లేదు. వరుస ప్లాపులతో సతమవుతున్నాడు. ఫ్యామిలీ స్టార్ తో హిట్ కొండదామనుకుంటే అది కూడా నిరాశపరిచింది. అందుకే విజయ్ దేవరకొండ ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అది కూడా ఇంట్లో వాళ్ల ఒత్తిడి వల్ల అట. విజయ్ ఎంత ప్రయత్నించినా హిట్ ట్రాక్ ఎక్కలేకపోతున్నాడు. అతని కెరీర్ గురించి ఆందోళన పడుతున్న పేరెంట్స్ విజయ్ జాతకం చూపించారట. ఈ క్రమంలో పేరులో మార్పులు చేసుకోవాలని వారు సూచించారట. అలాంటి వాటిపై నమ్మకం లేకపోయినా తన తల్లి కోసం పేరు మార్చుకోవడానికి ఒప్పుకున్నారట. అమ్మ అంటే విజయ్‌కి ఎంతో ప్రేమ అట.

# నీటి కొరతకు చర్యలేవి



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో మంచి నీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో మంచి నీటి సరఫరా కోసం.. అప్పర్ యమునా రివర్ బోర్డ్ (యూవైఆర్బీ)తో సంప్రదింపులు జరపాలని ఆప్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. న్యూఢిల్లీలో నెలకొన్న పరిస్థితులు నేపథ్యంలో మానవతా దృక్పథంతో మంచి నీటిని సరఫరా చేయాలంటూ యూవైఆర్బీకి ఈ రోజు సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆప్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. ఇది సున్నితమైన అంశమని అభివర్ణించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ప్రసన్న బి వరాలే ఆదేశించారు. ధర్మాసనం ఆదేశాల నేపథ్యంలో ఢిల్లీకి మంచి నీటి సరఫరా అంశంపై అప్పర్ యమునా రివర్ బోర్డ్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. న్యూఢిల్లీలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై సుప్రీంకోర్టు బుధవారం మండిపడింది. నీటి కొరత తీర్చేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అలాగే నగరంలో ట్యాంకర్ మాఫియా నియంత్రణతోపాటు మంచి నీటి వృధా కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారని ఆప్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు నిలదీసింది. ట్యాంకర్ మాఫియా నియంత్రించడంలో పోలీసుల జోక్యం చేసుకోవాలని ఆదేశించమంటారా? అంటూ ఆప్ ప్రభుత్వానికి మొట్టి కాయలు సైతం వేసింది. మరోవైపు ప్రజలకు సరఫరా చేస్తున్న మంచి నీటి పైపుల్లో నీరు ఉండడం లేదు... కానీ మంచి నీటి ట్యాంకర్ల పైపుల్లో నిత్యం నీరు ఎలా ఉంటుందంటూ ఆప్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు సంధించిన విషయం విధితమే. ఆ క్రమంలో ఈ అంశంపై గురువారం విచారణ చేపడతామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## జాతీయ భద్రతాసలహాదారుగా మరోసారి అజిత్ దోవల్ నియామకం

జాతీయ భద్రతాసలహాదారుగా మరోసారి అజిత్ దోవల్‌ను నియమించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రతాసలహాదారుగా ఆయనకు అవకాశం ఇవ్వడం ఇది మూడోసారి. అలాగే, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీగా పీకే మిశ్రాకు మరోసారి అవకాశమిచ్చినట్లు తెలిపింది. జూన్ 10వ తేదీ నుంచి ఆయన బాధ్యతల్లో ఉన్నారని ఈరోజు వెల్లడించింది. ప్రధాని సలహాదారులుగా అమిత్ ఖరే, తరుణ్ కపూర్‌లను నియమించినట్లు పేర్కొంది.

## ఘోరం.. ఒక ట్రైన్‌లో తల, మొండె.. మరో ట్రైన్‌లో కాళ్లు, చేతులు..



**భోపాల్ :** మధ్యప్రదేశ్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. రెండు వేర్వేరు రైళ్లలో ఓ బాలికకు చెందిన శరీర భాగాలు బ్యాగుల్లో మూటకట్టి పెట్టారు దుండగులు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ కేసును చేధించేందుకు రెండు రాష్ట్రాల పోలీసులు ఫుల్ ఫోకస్ పెట్టారు. విచారణలో రెండు రైళ్లే కాదు.. మరో రైలు అంశం కూడా చేరింది. నిందితులు.. బాలిక శరీర భాగాలను రెండు రైళ్లలో పడేసి.. మూడో రైలులో పారిపోయినట్లు అంచనా వేస్తున్నారు పోలీసులు. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది? ఏం జరిగింది? పూర్తి వివరాలు తెలుసుకుందాం.. శనివారం నాడు మోవ్ నుండి నాగ్దా మీదుగా ఇండోర్‌కు తిరిగి వస్తున్న రైలులో ట్రాలీ బ్యాగ్, గోనె సంచులలో ఒక బాలిక శరీర భాగాలు కనిపించాయి. తల, మొండెం మాత్రమే ఆ బ్యాగ్‌లో ఉన్నాయి. కాళ్లు, చేతులు లభించలేదు. అదే రోజు లక్ష్మీబాయి నగర్ నుంచి బయలుదేరి రిషికేశ్ చేరుకున్న రైలులో ఎస్-1, ఎస్-2 కప్లింగ్ మధ్య బియ్యం బస్తాలో రెండు చేతులు, రెండు కాళ్లు కనిపించాయి. వీటిని గుర్తించిన కొందరు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు.. విచారణ ప్రారంభించారు. ఈ ఘటన శనివారం జరిగినట్లు గుర్తించిన పోలీసులు.. రైళ్ల రాకపోకలను, అందులో ప్రయాణించిన వారిని పరిశీలించారు. ఆ రోజున సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల మధ్య రెండు రైళ్లు ఉజ్జయిని ప్లాట్‌ఫారమ్ నెంబర్ 2, 3పై ఉన్నాయని.. అప్పుడే నిందితులు ఈ బస్తాలను రైళ్లలో వేసి ఉంటారని ప్రాథమిక అంచనాకు వచ్చారు పోలీసులు. అదేవిధంగా ప్లాట్‌ఫామ్ నెంబర్ 5పై నిలిచి ఉన్న మరో రైలు నుంచి నిందితులు తప్పించుకుని ఉంటారని భావిస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించినా.. ఎవరూ అనుమానాస్పదంగా కనిపించలేదని అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు.. నిందితులను కనిపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. నిందితులెవరో తెలిపిన వారికి రూ. 10 వేలు రివార్డ్ కూడా ఇస్తామని ప్రకటించారు.

## సురక్షిత, సుసంపన్న భారత్ ఆవిష్కరణ : రాజ్‌నాథ్ సింగ్



మోదీ 3.0లో రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఐదేండ్లలో తన విజన్ గురించి వివరించారు. మరింత భద్రమైన, స్వయం సమృద్ధితో కూడిన సుసంపన్న భారత్ ఆవిష్కారానికి కృషి సాగిస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రక్షణ పరికరాలు, సాయుధ దళాల ఆధునికీకరణ, సైనిక సంక్షేమం వంటి రంగాల్లో ప్రధానంగా తాము దృష్టి కేంద్రీకరిస్తామని మంత్రి పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో డిఫెన్స్ ఎగుమతులను భారీగా పెంచే లక్ష్యంగా ముందుకు సాగుతామని వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగ ఎగుమతులు రూ. 21083 కోట్లకు చేరుకున్నాయని 2028-29 నాటికి రూ. 50,000 కోట్ల ఎగుమతుల లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సాయుధ దళాలు అన్ని సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు అత్యాధునిక ఆయుధాలు సమకూరుస్తామని చెప్పారు.

### కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్..

## తెలుగు రాష్ట్రాలకు శుభవార్త!




**న్యూ ఢిల్లీ:** టీడీపీ యంగ్ ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో మధ్యాహ్నం 01:10 గంటల సమయంలో కేంద్ర పౌర విమానా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దేశంలో అత్యంత పిన్న వయసులో కేంద్ర కేబినెట్ మంత్రి పదవి రామ్మోహన్ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. శ్రీకాకుళం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు తనకు కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. తనపై నమ్మకంతో ప్రధాని నరేంద్ర మోదీ.. పౌర విమానయాన శాఖ అప్పగించారన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్ని శాఖలను మోదీ కోరారని మంత్రి చెప్పుకొచ్చారు.

**ఆ ముగ్గురికీ ధన్యవాదాలు!**

'కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉంది. భగవంతుడు, మా నాన్న ఎర్రన్న నాయుడు ఆశీస్సులు నాకు ఉన్నాయి. బాధ్యత రావడానికి కారణమైన చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, శ్రీకాకుళం తెలుగు ప్రజలకు ధన్యవాదాలు. పౌర విమానయాన శాఖ కేటాయించిన మోదీకి కృతజ్ఞతలు. దేశంలో, ప్రపంచంలో అత్యధికంగా అభివృద్ధి సాధిస్తున్న రంగం విమానయాన రంగం. యువతకు బాధ్యత ఇస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని మోదీ నాకు ఈ బాధ్యత అప్పగించారు. నా శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తాను. 100 రోజుల ప్రణాళిక తయారు చేస్తాం. 2047 నాటికి సివిల్ ఏవియేషన్‌లో ఏ కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలు రూపొందిస్తాం. సామాన్య ప్రయాణికుల కోసం ఈజ్ ఆఫ్ ఫ్లైయింగ్‌పై దృష్టి పెడతాం. పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖను నిర్వహిస్తాం. భవిష్యత్తులో 100 శాతం పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని రామ్మోహన్ చెప్పారు.

**తెలుగు రాష్ట్రాలకు శుభవార్త!**

'ఎయిర్ పోర్టుల నిర్మాణం వేగవంతం చేస్తాం. సామాన్యులకు విమానయాన రంగాన్ని చేరువ చేస్తాం. విమానయాన రంగానికి పునాదులు వేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్యులకు విమాన ప్రయాణం చేరువైంది. జ్యోతిరాదిత్య సింధియా సూచనలు తీసుకున్నాను. డీజీ యాత్రను విమానాశ్రయాలకు విస్తరిస్తాం. సివిల్ ఏవియేషన్ ఆఫ్ ఇండియా బెస్ట్‌గా తీర్చిదిద్దుతాం. మోదీ, చంద్రబాబు విజనరీ లీడర్స్. వారిద్దరి లిడర్ షిప్‌లో పౌర విమానయాన శాఖను ముందుకు తీసుకువెళతాను. భోగాపురం ఎయిర్ పోర్టును రికార్డు సమయంలో పూర్తి చేసి విమానాలు ల్యాండ్ చేస్తాం. విజయవాడ, తిరుపతికి కనెక్టివిటీ పెంచుతాం. రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తాను. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంట్‌ను ఏపీ నుంచి ప్రారంభిస్తాను. ఏపీ, తెలంగాణ సహా రాష్ట్రాల వారిగా విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేస్తాం. విజయవాడ టెర్మినల్ నిర్మాణం పూర్తి చేస్తాం. విజయవాడ ఎయిర్ పోర్టు కనెక్టివిటీ పెంచుతాం' అని కేంద్ర మంత్రి రామ్మోహన్ మీడియాకు వెల్లడించారు.

## రియాసి బస్సుపై ఉగ్రదాడి.. 50 మంది అనుమానితులు అరెస్టు



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని రియాసిలో ఓ బస్సుపై ఉగ్రవాదులు దాడి చేసిన ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆ ఘటనతో లింకు ఉన్నట్లు అనుమానిస్తున్న 50 మందిని ఆధీనంలోకి తీసుకున్నారు. రియాసి జిల్లాలో ఓ బస్సుపై కాల్పులు జరపగా, ఆ కాల్పుల్లో 9 మంది మృతిచెందారు. 41 మంది గాయపడ్డారు. 50 మందిని అరెస్టు చేసిన పోలీసులు .. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## మోదీ సర్కార్ నిర్వాకంతో అంధకారంలో 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం



నీట్ పరీక్షలో జరిగిన అక్రమాల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్ నిర్వాకంతో నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం గందరగోళంగా మారిందని దుయ్యబట్టారు. నీట్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని, పేపర్ లీకేజ్ సహా పలు అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, అవినీతి వంటి ఎన్నో లోటుపాట్లు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఖర్గే ఆరోపించారు. పరీక్షా కేంద్రాలు, కోచింగ్ కేంద్రాలు కుమ్మక్కయ్యాయని ఖర్గే అన్నారు. డబ్బులు చెల్లించి పేపర్ తీసుకునే గేమ్ నడిచిందని దుయ్యబట్టారు. నీట్ స్కామ్‌లో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఈ కుంభకోణానికి కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని తిరస్కరించారు




ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని విస్పష్టంగా తిరస్కరించారని కాంగ్రెస్ పేర్కొంది. బీజేపీకి వ్యతిరేకంగా వచ్చిన ఈ ఫలితాలు ప్రధాని మోదీ వ్యక్తిగత వైఫల్యంగా తాను పరిగణిస్తానని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ అన్నారు. ముకుల్ వాస్నిక్ గురువారం అహ్మదాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి నైతిక ఓటమి ఎదురైందని పేర్కొన్నారు. భారత ప్రజలు మోదీ నాయకత్వాన్ని తిరస్కరించారని, ప్రజలు తాము ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు, అంశాల వారీగా మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు.

## ఐస్‌క్రీమ్‌లో చేతి వేలు... పోలీసులను ఆశ్రయించిన డాక్టర్



తింటున్న ఐస్‌క్రీమ్‌లో చేతి వేలు ఉండడాన్ని గమనించి డాక్టర్ నిర్ఘాంత పోయారు. ఆ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తులో భాగంగా ఐస్‌క్రీమ్‌లోని చేతి వేలును పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఈ ఘటన ముంబై మహానగరంలో చోటు చేసుకుంది. పశ్చిమ మలాడ్‌లో నివసిస్తున్న డాక్టర్ (26) భోజనం అనంతరం ఆన్‌లైన్‌లో బటర్ స్కాచ్ కోన్ ఐస్‌క్రీమ్ కోసం ఆర్డర్ పెట్టారు. ఇంటికి వచ్చిన ఐస్‌క్రీమ్ తింటుండగా.. అందులో అర అంగుళం మేర చేతి వేలు ఉండడాన్ని గమనించారు. ఆ చేతి వేలుకి గోరుతోపాటు కండ పట్టి చర్మం ఉండడంతో.. డాక్టర్ ఒకింత ఆందోళనకు గురయ్యారు. దీంతో డాక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో చేతి వేలును పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. అయితే ఈ చేతి వేలు.. ఎవరిది? మనుషుల దేనా?. ఐస్‌క్రీమ్‌లోకి ఎలా వచ్చింది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందులోభాగంగా ఐస్‌క్రీమ్ కంపెనీ సిబ్బందిని సైతం పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## 'నీట్' పరీక్షలో గ్రేస్ మార్కులు రద్దు: సుప్రీం కోర్టు

ఢిల్లీ: వైద్య విద్య కోర్సులైన ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(%చీజుజు%)లో ఇకపై గ్రేస్ మార్కులు ఉండబోవని సుప్రీంకోర్టు(%ూబజూతీవవఎవ జశీబతీ%) స్పష్టం చేసింది. నీట్, యూజీ 2024 పరీక్షను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. నీట్ కౌన్సెలింగ్‌ని ఆపేది లేదని కోర్టు స్పష్టం చేసింది. నీట్ 2024కి హాజరైన 1,563 మంది విద్యార్థుల గ్రేస్ మార్కులను రద్దు చేస్తామని, వారు మళ్లీ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. వారికి జూన్ 23న మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని వెల్లడించింది. మళ్లీ పరీక్ష రాయడానికి ఇష్టపడని వారికి గ్రేస్ మార్కులు లేకుండానే ఫలితాలు ప్రకటిస్తామని కోర్టు వివరించింది. నీట్-యూజీ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పలు హైకోర్టుల్లో దాఖలు చేసిన పిటిషన్లన్నింటినీ సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) కోరింది. ఈ విషయమై తాము అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని బుధవారం ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. కొందరికి గ్రేస్ మార్కులు కేటాయించడం, పేపర్ లీక్, ఇతర అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలంటూ కోర్టులు ఆదేశించిన నేపథ్యంలో ఎన్టీఏ ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేసింది. ఏడు హైకోర్టులతో పాటు సుప్రీంకోర్టులోనూ ఈ అంశంపై పిటిషన్లు దాఖలయ్యాయని ఎన్టీఏ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. తదుపరి విచారణను జూలై 5కు వాయిదా వేసింది. మరోవైపు 1500 మందికి పైగా విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ 'ఫిజిక్స్ వాలా' సంస్థ సీఈవో అలఖ్ పాండే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పాండే పిటిషన్‌తో పాటు మరో రెండు పిటిషన్లపై గురువారం విచారణ జరిపింది. నీట్-యూజీ పరీక్షలో కొద్ది మంది అవకతవకలకు పాల్పడితే పేపర్ లీకైనట్లు కాదని ఎన్‌టీఏ డీజీ సుబోధ్ సింగ్ అన్నారు. ""నీట్-యూజీ పరీక్షకు సంబంధించి 63 మంది విద్యార్థులు అక్రమాలకు పాల్పడినట్లు తెలింది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net